DATE: 04-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 247

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శుక్రవారం 04 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




మంత్రిపైనే హత్యకు కుట్రలా
మండిపడ్డ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

2లో



తెలంగాణ వ్యాప్తంగా 5నుంచి హెల్త్‌ప్రొఫైల్
ఆశాలకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చాం.. జీతాలు పెంచాం

5లో

ఉక్రెయిన్ పురుద్ధరణ బాధ్యత

# రష్యాదే

**నష్టానికి మూల్యం చెల్లించుకోక తప్పదు**

## ఎంత నష్టపోయినా లొంగిపోయే ప్రసక్తి లేదు
## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటన

- **రష్యా ఆస్తులు స్వాధీనానికి పార్లమెంట్ ఆమోదం**
- **ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న రష్యా దహనకాండ**
- **ఎనిమిదో రోజూ కొనసాగిన రష్యా దాడులు**
- **ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఎదురుదెబ్బ**
- **మేజర్ జనరల్ హతమయ్యాడని వార్తలు!!**



కీవ్,మార్చి3: రష్యాతో యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్‌ను పునర్నిర్మిస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ హామీ ఇచ్చారు. ఇప్పుడు జరిగిన నష్టానికి రష్యా ప్రతి పైసా చెల్లిస్తుందని ప్రకటించారు. రెండు ప్రపంచ యుద్ధాలు, మూడు కరువులు, చెర్నోబిల్ పేలుడు, క్రిమియా ఆక్రమణ.. ఇలా వీటన్నింటి నుంచీ బయటపడ్డామని ఆయన పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలని రష్యా అనేక మార్లు ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. కానీ.. ఆ ప్రయత్నాలేవీ సఫలం కాలేదన్నారు. ఇంత జరిగిన తర్వాత తాము భయపడుతూ.. రష్యాకు లొంగిపోతామని ఎవరైనా అనుకుంటే అది నిజం కాదని, ఉక్రెయిన్ ప్రజల గురించి వారికి - మిగతా 2లో

మహిళాబంధు కేసీఆర్ పేరుతో

# ఉత్సవాలు

**అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు**

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు సంబరాలు
## పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,మార్చి 3: తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ, సంరక్షణ పథకాలు అద్భుతంగా అమలవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు టీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ సందరంబంగా వరుసగా మూడు రోజులపాటు పలు కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. మహిళా రఓఱణతో పాటు, వారి కోసం చేపట్టిన వివిధకార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో మహిళా బంధు కేసీఆర్ పేరిట సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 10 లక్షల మంది పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇలా చేయడం దేశంలోనే తొలిసారని పేర్కొన్నారు. సుమారు 11లక్షల మంది మహిళలకు కేసీఆర్ కిట్ పథకం అమలైందన్నారు. ఇంతటి ఘనమైన మహిళా సంక్షేమ మైలురాళ్లను చేరుకున్న నేపథ్యంలో, ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని టీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా ఈ నెల 6వ తేదీన పార్టీ మహిళా నాయకులు కేసీఆర్‌కు రాఖీలు కట్టాలని కేటీఆర్ సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లతో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం నిర్వహించాలన్నారు. కేసీఆర్ కిట్, షాదీ ముబారక్, థాంక్యూ కేసీఆర్ ఆకారం వచ్చేలా మానవహారాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల నివాసాలకు టీఆర్ఎస్ నాయకులు - మిగతా 5లో



డబుల్ ఇళ్లతో మిమ్ములను

## కోటీశ్వరులను చేశాం

- పేదలకు విలువైన స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చాం
- వీటిని కాపాడుకునే బాధ్యత ఇక మీదే
- మారేడుపల్లిలో డబుల్ ఇళ్లు ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్,మార్చి3: డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఆనందం చూస్తుంటే.. కడుపు నిండినంతా పనైందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. - మిగతా 5లో



## ఉక్రెయిన్ పరిస్థితులపై విదేశాంగ శాఖ చర్చలు

సలహా, సంప్రదింపుల కమిటీ భేటీలో పాల్గొన్న రాహుల్

విద్యార్థుల తరలింపు.. పరిస్థితులపై జైశంకర్ వివరణ

న్యూఢిల్లీ,మార్చి3: ఉక్రెయిన్ పరిస్థితులు, విద్యార్థుల తరలింపు తదితర అంశాలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో సలహా, సంప్రదింపుల కమిటీ చర్చించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హాజరయ్యారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. మొత్తం 21 మంది ఇందులో సభ్యులుగా ఉంటారు. ఉక్రెయిన్ పరిస్థితులు, అక్కడి భారతీయులను తరలిస్తున్న విధానం, ప్రభుత్వం చేపడుతున్న చర్యలను కేంద్రం ఈ సభ్యులకు సవివరంగా తెలిపింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ హాజరయ్యారు. వీరితో పాటు ఎంపీ ఆనంద్ శర్మ, - మిగతా 5లో

# ఢిల్లీలో అనూహ్య రాజకీయ పరిణామం

న్యూఢిల్లీ,మార్చి3: ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో బీజేపీ నాయకులు, రాజ్యసభ సభ్యులు సుబ్రహ్మణ్య స్వామి, భారతీయ కిసాన్ యూనియన్ నాయకులు రాకేశ్ తికాయత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులతో పాటు భవిష్యత్ రాజకీయాలపై చర్చించారు. కేసీఆర్‌తో కలిసి సుబ్రమణియన్ స్వామి, రాకేశ్ తికాయత్ లంచ్ చేశారు. వారితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ ఉన్నారు. బీజేపీ, కాంగ్రెసేతర పార్టీలతో జాతీయ స్థాయి కూటమిని ఏర్పాటు చేసేందుకు వివిధ పార్టీల మద్దతు కూడగట్టే పనిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు.. ఇటీవలే మహారాష్ట్రలో పర్యటించిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాకరేతో పాటు ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్‌తో కేసీఆర్ సమావేశమై జాతీయ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో దేశంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పాలనపై ప్రాంతీయ పార్టీలు విరుచుకు పడుతున్నాయి. సామాజిక న్యాయం, సమానత్వాన్ని - మిగతా 2లో

## బీజేపీ ఎంపీ సుబ్రమణ్యస్వామితో కేసీఆర్ భేటీ

భేటీలో పాల్గొన్న రైతునేత తికాయత్

నేడు ఝార్ఖండ్‌కు సీఎం కేసీఆర్

హేమంత్ సోరేన్‌తో భేటీ అయ్యే అవకాశం



## ప్రజానాడి




# మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర

8మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

- **తనను చంపించేందుకు మంత్రి కుట్ర**
- **ఆర్థికంగా దెబ్బతీసి వేధించారు**
- **అందుకే చంపాలనుకున్నా**
- **పోలీసుల ముందు ఒప్పుకున్న రాఘవేంద్ర రాజు**

హైదరాబాద్,మార్చి 3: మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర జరిగిందంటూ సైబరాబాద్ పోలీసులు తెలిసిందే. ఈ హత్యకు రూ.15 కోట్ల సుపారీ అందిందని చెప్పిన పోలీసులు.. హత్యకు కుట్రపన్నిన 8 మందిని బుధవారం అరెస్టు చేశారు. గచ్చిబౌలిలోని తన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. - మిగతా 2లో



## హత్యకుట్ర వెనుక టీఆర్ఎస్ కుట్ర

డీకే అరుణతో భేటీ అయిన బండి

- కుట్రలతో బీజేపీని అడ్డుకోలేరన్న నేతలు
- కథ స్క్రీన్ ప్లే అంత సీఎం ఆఫీస్ నుండే జరిగింది
- సీఎం, ఆయన కుటుంబం పెద్ద అవినీతి కుటుంబం
- మా నాయకుల పరువు తీసే ప్రయత్నం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్
- శ్రీనివాస్‌గౌడ్ హత్యాయత్నం కేసు ఓ కుట్ర
- పీకే సలహాలతోనే ఇలాంటి కుట్ర కేసులు: డీకే అరుణ

హైదరాబాద్,మార్చి 3: మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర వెనుక బీజేపీ ఉందనటాన్ని కమలనాథులు ఖండించారు. ఇదంతా ఓ పథకం ప్రకారం జరిగిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం ఉదయం బీజేపీ సీనియర్ నేత డీకే అరుణ నివాసానికి బండి సంజయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన - మిగతా 2లో

## ఉక్రెయిన్ పురుద్ధరణ బాధ్యత

# రష్యాదే

మొదటిపేజీ తరువాయి..

ఏమీ తెలియదన్నట్లేనని వ్యాఖ్యానించారు. అసలు ఉక్రెయిన్ గురించి పుతిన్‌కు ఏమీ తెలియదని జెలెన్స్కీ ఎద్దేవా చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం భీకరంగా సాగుతోంది. రాజధాని కైవ్, ఖార్కివ్ నగరాల్లో రష్యన్ సైన్యం విధ్వంసం సృష్టించింది. నివాస ప్రాంతాలతో పాటు ఆసుపత్రుల వద్ద షెల్లు జరిగాయి. సైనిక చర్యలు ప్రారంభమై ఎనిమిది రోజులు కావొస్తున్నా ఉ



క్రెయిన్ లొంగకపోవడంతో రష్యా ఇప్పుడు ఆర్థిక మూలాలపై దెబ్బతీస్తున్నది. ఇందులో భాగంగా చెర్నిహివ్ ఆయిల్ డిపోపై రష్యా మిస్సైల్‌తో దాడి చేసింది. ఉక్రెయిన్‌పై దాడి చేసి అనేక ప్రాంతాలను ధ్వంసం చేసిన రష్యా అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంటుందని, ధ్వంసం చేసిన అన్నింటినీ దగ్గరుండి నిర్మిస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ అన్నారు. ఈ యుద్ధం వల్ల కొంత స్వేచ్ఛ తప్ప ఇంకేమీ నష్టపోవడం లేదని దేశ ప్రజలను ఉద్దేశించి అన్నారు. ప్రపంచ దేశాల నుంచి ఉక్రెయిన్ రక్షణ సహాయం తీసుకుంటోందని జెలెన్స్కీ వెల్లడించారు. ఈ మేరకు గురువారం జెలెన్స్కీ ఒక ప్రకటన విడుదల చేశారు. కూలి పోయిన ప్రతి ఇంటిని, ధ్వంసమైన ప్రతి వీధిని, నష్టపోయిన ప్రతి నగరాన్ని, తిరగబడ్డ ప్రతి రోడ్డుని రష్యానే తిరిగి నిర్మిస్తుంది. విరాళం, నష్టపరిహారం లాంటి పదాలు ఏవైనా కావచ్చు. కానీ ఉక్రెయిన్‌లో మీరుచేసిన విధ్వంసం, నష్టానికి మీరే మూల్యం చెల్లిస్తారు. ధ్వంసమైన ప్రతిదాన్ని మీరే తిరిగి నిర్మిస్తారు' అని జెలెన్స్కీ అన్నారు. ఉక్రెయిన్‌లో ఎనిమిదో రోజూ రష్యా విజృంభణ కొనసాగుతోంది. అయినా ఇప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా సేనలు పట్టు సాధించలేదు. ఇప్పటికే రష్యా విదేశాంగ మంత్రి 'న్యూక్లియర్' హెచ్చరికలు చేశారు. యుద్ధం మధ్యలో ఒకసారి ఉక్రెయిన్–రష్యా మధ్య జరిగిన చర్చలు ఫలితాన్ని ఇవ్వలేదు. కాగా, చర్చలకు సిద్ధమని రష్యా గురువారం మరోసారి ప్రకటించింది. రష్యా దురాక్రమణ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 2 వేల మంది పౌరులు మృతి చెందినట్లు ఉక్రెయిన్ స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొంది. మరోవైపు, ఉక్రెయిన్ నుంచి రష్యా సేనల ఉపసంహరణకు అనుకూలంగా ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ బుధవారం ఓటు వేసింది. కీవ్‌లో చిక్కుకుపోయిన భారతీయులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే రాజధానిని వదిలిపెట్టాలని ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం సూచించింది. కాగా, ఉక్రెయిన్ పార్లమెంటు నేడు కీలక చట్టానికి ఆమోదం తెలిపింది. దేశంలో రష్యాకు చెందిన, ఆ దేశ పౌరులకు కానీ చెందిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి అనుమతించే చట్టాన్ని ఉక్రెయిన్ పార్లమెంట్ ఆమోదించింది. తీవ్రంగా దాడులు చేస్తున్న రష్యా సేనలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రష్యా సైనిక మేజర్ జనరల్ ఆండ్రీ సుఖోవెట్ స్కీ ఉక్రెయిన్ దాడుల్లో చనిపోయినట్లు తూర్పు యూరప్‌కు చెందిన అతిపెద్ద మీడియా సంస్థ నెక్స్టా ట్వీట్ చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా సేనలు దండయాత్ర ప్రారంభించిన తర్వాత.. జనరల్ స్థాయి అధికారి చనిపోవడం ఇదే మొదటి సారి. ఇప్పటికే రష్యన్ సైనికులు ఉక్రెయిన్ లో తాము ఎవరిపై పోరాడాలో తెలియక తీవ్ర వేదనకు గురవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ బలగాలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా.. పట్టుదలతో పోరాడుతూ తమ భూభాగాన్ని కాపాడుకునేందుకు ప్రాణాలను కూడా లెక్కచేయడంలేదు.

# మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర

మొదటిపేజీ తరువాయి..

'మహబూబ్‌నగర్‌కు చెందిన ఫారూక్, హైదర్‌అలీ ఫిబ్రవరి 25న హైదరాబాద్‌లోని సుచిత్ర వద్ద ఓ లాడ్జిలో ఉన్నారు. 27న టీ తాగడానికి బయటికి రాగా, వీరిద్దరిని హతమార్చేందుకు నాగరాజు, విశ్వనాథ్, యాదయ్య మారణాయుధాలతో వెంబడించారు. తప్పించుకొన్న హైదర్‌అలీ, ఫారూక్.. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదైంది. ఫిబ్రవరి 26న ఫారూక్, హైదర్‌అలీ కోసం మిగతా లాడ్జిల్లో నాగరాజు, విశ్వనాథ్, యాదయ్య వెతుకుతుండగా వాళ్లను అరెస్టు చేశాం. 27న కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు పంపాం. ఆ దర్యాప్తులో మాకు ఓ హత్యకు సంబంధించిన సమాచారం వెలుగులోకి వచ్చింది.

దీంతో నాగరాజును విచారించగా అతడు, మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు, మరికొందరితో కలిసి ఓ ప్రముఖ వ్యక్తిని హతమార్చేందుకు కుట్ర పన్నుతున్నట్టు తెలిసింది. కొన్ని ఆధారాలు సేకరించగా రాఘవేంద్రరాజు, మున్నూరు రవి, మధుసూదన్‌రాజు ఢిల్లీలో ఉన్నట్టు తెలిసింది. ఆ తర్వాత సాంకేతిక పరిజ్ఞానంతో వీరి లొకేషన్ చూడగా ఢిల్లీలోని సౌత్ ఎవెన్యూ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఇంట్లోని సర్వెంట్ క్వార్టర్స్‌లో ఉన్నట్టు స్పష్టమైంది. రాఘవేంద్రరాజు, మధుసూదన్‌రాజు, మున్నూరు రవిని అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చాం. వారిని విచారించగా ఈ ముగ్గురితో పాటు అమరేందర్‌రాజు కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హత్యకు రూ.15 కోట్ల సుపారీ డీల్ మాట్లాడుకొన్నట్టు తెలిసింది. నాగరాజు అరెస్టు విషయం తెలియగానే.. రాఘవేంద్రరాజు, మధుసుదన్‌రాజు, అమరేందర్‌రాజు, మున్నూరు రవి మహబూబ్‌నగర్ నుంచి వైజాగ్, అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లారు. అక్కడ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి పీఏ రాజు, డ్రైవర్ తాపా సహాయంతో సర్వెంట్ క్వార్టర్స్‌లో ఉన్నారు. వారిని అరెస్టు చేసి తీసుకొచ్చామని, అరెస్టయిన రాఘవేంద్రరాజు, మున్నూరు రవి నుంచి 9ఎంఎం తుపాకి, రెండు బుల్లెట్లు, 6 రౌండ్లతో కూడిన రివాల్వర్‌ను స్వాధీనం చేసుకొన్నామని సీపీ వివరించారు. సాంకేతికంగా, శాస్త్రీయంగా ప్రాథమిక ఆధారాలు సేకరించగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హత్యకు కుట్ర తేటతెల్లమైందని తెలిపారు. ఈ కుట్రతో సంబంధం ఉన్న 8 మంది.. రాఘవేంద్రరాజు, మధుసూదన్‌రాజు, మున్నూర్ రవి, అమరేందర్ రాజు, నాగరాజు, యాదయ్య, విశ్వనాథ్, తాపాను అరెస్టు చేశామని తెలిపారు. నిందితులను అరెస్టు చేసే సమయంలో ఢిల్లీ పోలీసులకు పూర్తి సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై హత్యాయత్నం కేసులో వివరాలను సిపి స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2017 నుంచి తనను చంపేందుకు ప్రయత్నం చేశారు. నన్ను, నా కుటుంబాన్ని శ్రీనివాస్‌గౌడ్ టార్గెట్ చేశారు. శ్రీనివాస్‌గౌడ్ నుంచి ప్రాణ హాని ఉంది. వేధింపులు తట్టుకోలేకే శ్రీనివాస్‌గౌడ్‌ను చంపాలనుకున్నా. నాపై శ్రీనివాస్‌గౌడ్ 30 కేసులు పెట్టించారు. ఒకే రోజు 10 కేసులు పెట్టించారు. నా బార్‌షాప్‌ను మూసివేయించి ఇబ్బందిపెట్టారు. ఆర్థికంగా కూడా నాకు నష్టం చేయించారు. నాకు రూ.6 కోట్లు నష్టం చేశారు. నాకు రావాల్సిన డబ్బులను రాకుండా అడ్డుకున్నారని రాఘవేంద్రరాజు తెలిపారు.

# 10న ఫలితాలు రాగానే పెట్రో ధరల పెంపు

## కేంద్రం రెడీగా ఉందన్న మంత్రి హరీష్ రావు

## ఆరోగ్య రంగంలో తెలంగాణ నంబర్‌వన్ అన్న మంత్రి

## ముథోల్‌లో 30 పడకల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

నిర్మల్,మార్చి 3: యూపీలో ఈనెల 10న ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో ఎన్నికల ముందు ఇలాగే జరిగిందన్నారు. ఇప్పుడు కూడా అదే జరుగుతుందని అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తెలంగాణ దేశంలో మూడో స్థానంలో ఉంది. బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్ చివరి స్థానంలో నిలిచిందని హరీశ్ రావు అన్నారు. గురువారం జిల్లాలోని మధోల్‌లో నూతనంగా నిర్మించిన 30 పడకల దవాఖాన భవన నిర్మాణానికి మంత్రులు హరీశ్ రావు, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ..కేంద్రంలో ఝూటే బాజీ సర్కార్ పాలన కొనసాగు తుందని మండిపడ్డారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కటి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై రెండు పార్టీల నాయకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెట్రోల్, డీజిల్, ఎరువులు, వంట గ్యాస్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. విద్యుత్ సంస్కరణల పేరిట కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని మభ్యపెడుతుంది. ఐదేళ్లలో రూ.25 వేల కోట్లు ఇస్తామంటూ రైతుల బావుల దగ్గర మీటర్లు పెడుతున్నదని ఆరోపించారు. ఒక పూట ఉపాసం ఉంటాం కానీ, రైతులకు అన్యాయం చేసేది లేదని సీఎం కేసీఆర్ చెప్పారు. రాష్ట్రంలో యాసంగి వడ్లను కొనకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బీజేపీ నాయకులు మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. మనకు విద్వేషాలు, కొట్లాటలు ముఖ్యం కాదు. గలగల పారే గోదావరి జలాలు కావాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని మంత్రి హరీష్ రావు అన్నారు. దేశంలో బీజేపీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టి స్వార్థం కోసం పని చేస్తున్న పార్టీ బీజేపీ అని మండిపడ్డారు. గ్రామాలలో టీఆర్ఎస్ కార్యకర్తలు చర్చలు పెట్టి కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు. పక్కన ఉన్న మహారాష్ట్రలో పింఛన్ రూ.500 ఉంటే తెలంగాణలో రూ.2016 ఇస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు రైతులు తెలంగాణలో భూములు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఉచిత కరెంటును ఉపయోగించుకుంటున్నారన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం మళ్లీ పెట్రోల్,డీజిల్ ధరలు పెంచుతుందని విమర్శించారు. ఉత్తర ప్రదేశ్‌లో పేద ప్రజలకు అందని వైద్యం తెలంగాణ ప్రజలకు అందుతుందన్నారు. విద్యాపరంగా తెలంగాణ దేశంలో మూడవ స్థానంలో ఉందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# ఢిల్లీలో అనూహ్య రాజకీయ పరిణామం

మొదటిపేజీ తరువాయి..

సాధించేందుకు అన్ని పార్టీలు ఒక్క తాటిపైకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జాతీయ స్థాయిలో పార్టీల నేతలు, పౌర సమాజ సభ్యులు, భావ సారూప్యత కలిగిన వ్యక్తులు, సంస్థలు ఉమ్మడి వేదిక పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు కేసీఆర్. ఈ లక్ష్యాలను సాధించే దిశగా అన్ని పార్టీల, వివిధ ప్రజా సంఘాల నేతలతో సీఎం కేసీఆర్ సమావేశమవుతున్నారు. ఈక్రమంలో గురువారం ఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణాలో టీఆర్ఎస్ బీజేపీ ఉప్పు నిప్పులా మండి పోతుంటే ఢిల్లీలో మాత్రం సీఎం కేసీఆర్‌ను బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి కలుసుకున్నారు. ఇటు సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడుతున్నారు. అలాగే స్వపార్టీ మీదనే బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి కేంద్రాన్ని అనేక అంశాల్లో వ్యతిరేకిస్తుంటారు. ఈ క్రమంలో వీరిద్దరి భేటీ ప్రాధాన్యతను



సంతరించుకుంది. ఎంపీగా ఏప్రిల్ 24తో సుబ్రమణ్య స్వామి పదవీ కాలం ముగుస్తుంది. ఈ క్రమంలో కేంద్రాన్ని వ్యతిరేకించే సీఎం కేసీఆర్‌తో ఆయన భేటీ కావటంతో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సుబ్రమణ్యస్వామి కేసీఆర్ తో భేటీ కావటం మరింత ప్రాధాన్యతకు సంతరించుకుంది. భేటీ కేసీఆర్ ను బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి తో పాటు బికేయు రైతు సంఘం నేత రాకేష్ టికాయత్ సహా పలువురు పలువురు జాతీయ నేతలు కలిశారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ 23 లో ఉన్న కేసీఆర్ నివాసంలో కేసీఆర్ ను వీరు సమావేశమయ్యారు. చైనా సరిహద్దులోని గాల్వాన్ వ్యాలీలో జరిగిన హింసాత్మక ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన భారత అమర జవాన్లను ఆదుకునేందుకు, గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ సీఎం కేసీఆర్ రేపు ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. అందులో భాగంగా నేడు ఝార్ఖండ్ పర్యటన చేపట్టనున్నారు కేసీఆర్.. శుక్రవారం ఢిల్లీ నుంచి రాంచీ వెళ్లినున్న ఆయన.. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్‌తో భేటీకానున్నారు.. ఇక, వారి అధికారిక నివాసంలో రూ.10 లక్షల చెక్కులను ఝార్ఖండ్‌కు చెందిన ఇద్దరు అమర జవాన్ల కుటుంబాలకు అందజేయనున్నారు.

# హత్యకుట్ర వెనుక టీఆర్ఎస్ కుట్ర

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాక్షసానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎదుర్కోవడం బీజేపీకి కొత్తకాదన్నారు. కుట్ర వెనక ఉన్న అన్ని విషయాలను బయటపెడతామని స్పష్టం చేశారు. ఆరోపణలతో సీఎం కేసీఆర్ బీజేపీ పోరాటాన్ని ఆపలేరని బండి సంజయ్ అన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ.. కథ స్క్రీన్ ప్లే అంత సీఎం ఆఫీస్ నుండే జరిగిందన్నారు. సినిమా రిలీజ్ కాకా ముందే కథ అడ్డం తిరిగింది. కొందరు ఐపీఎస్ అధికారుల తీరు ను చూసి కింది స్థాయి పోలీసులు అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు. సీఎం కి కొమ్ముకాస్తూ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, నిన్న జరిగిన ఘటనకు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బలి అవుతారు.. వారిని సీఎం కాపాడుతారా అని ఆయన అన్నారు. ఖజితేందర్ రెడ్డి కేసీఆర్ దగ్గర ఉన్నాడు. ఎంత మంది హత్యకు కుట్ర చేశారో సీఎం చెప్పారు. డీకే అరుణ, జితేందర్ రెడ్డి ల పై తప్పుడు కథనాలు రావడం బాధాకరమన్నారు. వాళ్ళ ఇళ్ల మీద దాడులు చేశారు. కేసులో వారిద్దరి పేర్లు లేవు. ఆరోపణలు చేసిన టీఆర్ఎస్ నాయకులు తలకాయలు ఎక్కడ పెట్టుకుంటారు.. హత్య రాజకీయాలను బీజేపీ సమర్థించదని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు రిమాండ్ చేయబడ్డ వారు తమకు ప్రాణ భయం ఉందని మానవ హక్కుల కమిషన్ కి గతంలో ఫిర్యాదు చేసారన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర.. ఒక బోగస్ అని బీజేపీ సీనియర్ నేత డీకే అరుణ అన్నారు. ఎలాంటి విచారణకైనా సిద్ధమని స్పష్టం చేశారు. శ్రీనివాస్ గౌడ్‌ను చంపాల్సిన అవసరం ఎవరకీ లేదన్నారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి మంత్రి తాపత్రయ పడ్తున్నారని అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ అవినీతిపై పోరాడుతోన్న వారికి కచ్చితంగా షల్టర్ ఇస్తామని స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర వెనుక... ప్రశాంత్ కిషోర్ కుట్ర ఉందని ఆరోపించారు. 'రాత్రి వేళ ఇంటిపై రాళ్ళు వేయటం కాదు.. దమ్ముంటే నాపై రాజకీయంగా పోరాడాలి. ఇది బెంగాల్ కాదు.. పీకే వ్యూహాలు తెలంగాణలో పనిచేయవు. నీకు భార్య, పిల్లలున్నారని కేసీఆర్ గుర్తుంచుకోవాలి. మహిళాగా కేసీఆర్ ప్రభుత్వ అరాచకాలపై పోరాడుతాను. పులిలా ఉండే పోలీస్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర.. పిల్లిలా మారటం బాధాకరం అని డీకే అరుణ వ్యాఖ్యలు చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కేసు ఓ కుట్ర అని..కావాలనే తమపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె.. మంత్రి హత్య కుట్ర కేసు డ్రామాకు సీఎం కేసీఆరే మూలం అని అన్నారు. మొదటి ముద్దాయిగా కేసీఆర్ ను..రెండవ ముద్దాయిగా మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ ను చేర్చాలన్నారు. కేసీఆర్ కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. మంత్రి హత్యకు కుట్రపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. నిందితుల ఫ్యామిలీ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఎఫ్ఐఆర్ లో అన్ని కట్టుకథలే పెట్టారన్నారు. నిందితులను అరెస్ట్ చేశారా? కిడ్నాప్ చేశారా అనేది వాళ్ల కుటుంబ సభ్యులకు చెప్పాలన్నారు. పోలీసుల అదుపులో ఉన్నవారంతా.. ఒకప్పుడు మంత్రి శ్రీనివాస్ రెడ్డి అనుచరులేనన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర.. ఒక బోగస్ అని డీకే అరుణ అన్నారు. ఎలాంటి విచారణకైనా సిద్ధమని స్పష్టం చేశారు.

శ్రీనివాస్ గౌడ్‌ను చంపాల్సిన అవసరం ఎవరకీ లేదన్నారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి మంత్రి తంటాలు పడ్తున్నారని అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ అవినీతిపై పోరాడుతోన్న వారికి కచ్చితంగా షల్టర్ ఇస్తామని స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్య కుట్ర వెనుక... ప్రశాంత్ కిషోర్ కుట్ర ఉందని ఆరోపించారు. రాత్రి వేళ ఇంటిపై రాళ్ళు వేయటం కాదు.. దమ్ముంటే నాపై రాజకీయంగా



పోరాడాలి. ఇది బెంగాల్ కాదు.. పీకే వ్యూహాలు తెలంగాణలో పనిచేయవు. నీకూ భార్య, పిల్లలున్నారని కేసీఆర్ గుర్తుంచుకోవాలి. మహిళాగా కేసీఆర్ ప్రభుత్వ అరాచకాలపై పోరాడుతాను. పులిలా ఉండే పోలీస్ ఆఫీసర్ స్టీఫెన్ రవీంద్ర.. పిల్లిలా మారటం బాధాకరం అని డీకే అరుణ వ్యాఖ్యలు చేశారు.

తన భర్తను దొంగల్లా వచ్చి పట్టుకెళ్లారు

నాగరాజు భార్య సంచలన వ్యాఖ్యలు

మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర పన్నిన ఐదుగురు నిందితులను చర్లపల్లి జైలుకు సైబరాబాద్ పోలీసులు తరలించారు. ఈ క్రమంలోనే మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నాగరాజు అనే వ్యక్తి భార్య కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పుడు కేసులు పెట్టి పోలీసులు తమను వేధిస్తున్నారన్నారు. దొంగల లెక్క వచ్చి ఫిబ్రవరి 23వ తేదీన తన భర్తను కిడ్నాప్ చేశారన్నారు. 23న పోలీసులు మహబూబ్నగర్ నుంచి నాగరాజు ను తీసుకుని వెళ్తే.. పేట్ బషీరాబాద్ లో 25న దాడి ఎలా చేస్తాడు.? అని ఆమె ప్రశ్నించారు. ఫరూక్, హైదర్ ఆలీలకు సూపరి నాగరాజు ఇస్తే...తీస్కున్నది ఫారూఖ్, హైదర్ అలీ .. కాబట్టి వాళ్ళు కూడా నిందితులే కదా అన్నారు. వాళ్ళు బయట ఎందుకు ఉన్నారు వాళ్ళను సైతం అరెస్ట్ చెయ్యాలన్నారు. రోడ్ల పై కత్తులతో దాడి అని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ అంటున్నారు సిటీ లో అడుగడుగునా సీసీ కెమెరాలు ఉన్నాయి.. ఆ దృశ్యాలు బయట పెట్టండి? అని నాగారాజు భార్య డిమాండ్ చేశారు. జైల్లో ఉన్న భర్త తో మాట్లాడిన..ఎస్ఒటి పోలీసులు కార్లో తీసుకుని వచ్చారని చెప్పారన్నారు. 15 కోట్లు ఇచ్చే స్థోమత తమకు ఉందో లేదో పోలీసులే విచారణ చేసి చెప్పాలన్నారు. పోలీసులు, ప్రభుత్వం మీద నమ్మకం లేదన్నారు. సీబీఐతో విచారణ చేసి న్యాయం చెయ్యాలని నాగరాజు భార్య కోరారు.

# మంత్రిపైనే హత్యకు కుట్రలా

## మండిపడ్డ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## మంత్రి శ్రీనివాస గగౌడ్‌పై హత్య కుట్ర

## సమగ్ర విచారణ జరగాలన్న మంత్రి నిరంజన్

## రాజకీయంగా ఎదుర్కోలేకే హత్యకు కుట్ర

## బీజేపీ నేతల తీరుపై మండిపడ్డ జీవన్‌రెడ్డి

మహబూబ్‌నగర్,మార్చి 3: మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై హత్యకు కుట్రపన్నడం దారుణం. ఇలాంటి ఘటనలు జిల్లాలో జరగడం ఇలాంటి కుట్ర పన్నడం దుర్మార్గం అన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి మీద నిందలు వేశారు. కిడ్నాప్‌లు అంటూ తప్పుడు




దురదృష్టకరమని జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి గాని ప్రచారం చేశారు. బీజేపీ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారన్నారు. పార్టీలకతీతంగా అందరూ ఇలాంటి ఘటనలు ఖండించాలన్నారు. మంత్రికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ఉద్యమ నాయకుడు, ప్రభుత్వంలో క్రియాశీల నాయకుడిగా ఉన్న శ్రీనివాస్‌గౌడ్‌పై హత్యకు కుట్ర చేయడం దారుణమన్నారు. తెలంగాణ పోలీసులు తొందరగా స్పదించడం తోనే ఇంత పెద్ద కుట్ర బయటపడిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎవరిని వదిలిపెట్టమన్నారు. ప్రజా జీవితంలో ఉండేవాళ్లు, ఉండాలనుకునే వాళ్లు పని చేసి ప్రజల ఆదరణ పొందాలి... కాని రాజకీయ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడాలి అనుకోవడం, హత్యా రాజకీయాలకు కుట్రలు చేయడం సరికాదని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశంలో పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలు ప్రజలకు వెల్లడించాలని మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి డ్రైవర్ తాపాకు నోటీసులు ఇవ్వనున్నారు పోలీసులు. జితేందర్ రెడ్డి డ్రైవర్‌తో పాటు ఆయన పీఏను కూడా పోలీసులు విచారించనున్నారు. డీకే అరుణ, జితేందర్ రెడ్డి పాత్రపై కూడా విచారణ చేపట్టనున్నారు. మంత్రి హత్య కుట్ర కేసులో నిందితులకు జితేందర్ రెడ్డి పీఏ, డ్రైవర్ ఆశ్రయం ఇచ్చారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ హత్యకు కుట్ర పన్నిన ఐదుగురు నిందితులను చర్లపల్లి జైలుకు సైబరాబాద్ పోలీసులు తరలించారు. ఒక రాష్ట్ర మంత్రిపై హత్య కుట్ర చేయడం దారుణమని ఆర్మూర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ జీవన్ రెడ్డి అన్నారు. కుట్రలోని పాత్రదారులు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఇంట్లో ఎలా ఉన్నారని ప్రశ్నించారు. జితేందర్ రెడ్డికి వారికి సంబంధం ఏంటన్నారు. కిడ్నాప్‌ల గురించి మాజీ మంత్రి డీకే అరుణకు ముందే ఎలా తెలుసని నిలదీశారు. తమ ప్రభుత్వం ఇలాంటి చర్యలను కుట్రలను ఉపేక్షించదని, దోషులు ఎంతటి వారు అయిన శిక్ష తప్పదని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి పనులు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. సెక్షన్ 212 ప్రకారం నిందితులకు షెల్టర్ ఇచ్చిన వారూ కూడా దోషులే అని అన్నారు. డీకే అరుణ, జితేందర్ రెడ్డిలపై కేసులు పెట్టాలని డీజీపీ, సీపీలను కోరుతున్నామన్నారు. దోషులకు బీజేపీ షెల్టర్ ఇవ్వడం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో ఇలాంటి పనికి మాలిన రాజకీయాలు నడవవని జీవన్ రెడ్డి అన్నారు.



## ముత్యంపేట్ నుండి నిజామాబాద్ వరకు
# రైతు పాదయాత్ర

**మల్లాపూర్ మార్చి 03 (ప్రజామంటలు):** జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలం ముత్యంపేట లోని షుగర్ ఫ్యాక్టరీ నుండి నిజామాబాద్ గంజ్ వరకు చేపట్టనున్న రైతు మహా పాదయాత్ర. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని, పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని, పసుపు పంట కు మద్దతు ధర రూ 15,000 ప్రకటించాలని డిమాండ్ తోపాటు వరి, మొక్క జొన్న, రుణమాఫీ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ పాదయాత్రను రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల రైతులు ముత్యంపేట నుండి చేపట్టిన రైతుల పాదయాత్ర చేపట్టారు.

# మంత్రిపై హత్యా ప్రయత్నం చేసిన వారిని వెంటనే శిక్షించాలి

**మెట్‌పల్లి మార్చి 03 (ప్రజామంటలు):** రాష్ట్ర తెలంగాణ గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి ఆనంద్ గౌడ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ



ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గానికి చెందిన నాయకుడు సాంస్కృతిక క్రీడా ఆబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై హత్య ప్రయత్నం చేసినవారిని వెంటనే శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం తరఫున ఖండిస్తున్నామని మళ్లీ జరగకుండా చూడాలని కట్టుదిట్టమైన భద్రత మంత్రికి ఇవ్వాలని ఆయన పై హత్య ప్రయత్నం చేసిన దుండగులను ఎవరైనా సరే వదిలిపెట్టకుండా శిక్షించాలని ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు.

# గ్రామీణ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడమే జాగృతి లక్ష్యం

**మల్లాపూర్ మార్చి 03 (ప్రజామంటలు):** గ్రామీణ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకృషి చేస్తున్నారని అందులో ఫిబ్రవరి 17 న రాష్ట్ర స్థాయిలో మహిళా, పురుషుల వాలిబాల్ పోటీలు నిర్వహించి బహుమతులను అందించారని తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



అన్నారు. గురువారం రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యూత్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఐక్యమాత్యంగా ఉంటూ, క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ %డ% స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏలేటి శేఖర్ రెడ్డి, బొల్లారపు వినోద్, మదు, రంజిత్, అశోక్, నాగ శేషు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం
## డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

**కరీంనగర్ మార్చి 03 (ప్రజామంటలు):** నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు నరేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కొరకు 1126 మంది నిరుద్యోగ యువత



ఆత్మబలిదానాలకు చేసుకొని స్వరాష్ట్రం సాధించుకుంటే నేడు కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాట మాడుతోందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధర్, చిన్ని బాయ్, అశోక్, రాజు, సురేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ మార్చి 03 (ప్రజామంటలు):** కరీంనగర్ స్మార్ట్ సిటీ నిర్మాణంలో భాగంగా తీగలగుట్టపల్లి 2, 22 డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పట్టణంలో విలీనం అయిన ప్రతి డివిజన్ పరిదిలో తాగు నీటి సమస్య లేకుండా మరియు సీసి రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# జిల్లా, మండల పంచాయతీ అధికారులకు తాఖీదులు
## ఈనెల 5న రాష్ట్ర సమాచార కమీషన్‌లో మూడు కేసుల విచారణ
## బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగంపై కొనసాగుతున్న పోరాటం

**బుగ్గారం/జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ నుండి జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి, బుగ్గారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలకు మొత్తం మూడు తాఖీదులు జారీ అయ్యాయి. ఈనెల 5న శనివారం ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీచేశారు. బుగ్గారం గ్రామ



పంచాయతీ లో నిధుల దుర్వినియోగం పై పోరాటం గత రెండు ఏండ్లుగా కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి బుగ్గారం గ్రామస్తులతో కలిసి గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విచారణ జరిపిన పంచాయతీ అధికారులు రూ.16 లక్షల పైచిలుకు నిధులు దుర్వినియోగం అయినట్లు బుగ్గారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో పాటు పాత - కొత్త పంచాయతీ కార్యదర్శులకు 2020 నవంబర్ 27న షోకాజ్ నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. తర్వాత పిర్యాదు దారునికి కూడా ఎలాంటి వివరాలు తెలుపలకుండా ఉన్నతాధికారులు గోప్యంగా, అనుమానాస్పదంగా వ్యవహరించారని ఆరోపించారు. అట్టి షోకాజ్ నోటీసులపై ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలు తెలపాలని స.హ. చట్టం 2005 ద్వారా కోరానని పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. స.హ. చట్టం దరఖాస్తుతో పాటు అప్పీలు చేసినా సమాచారం ఇవ్వకపోవడంతో రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించాడు. ఈమేరకు మార్చ్ 5న రాష్ట్ర సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి నోటీసులు జారీ చేశారు. బుగ్గారం గ్రామపంచాయతీ కి మంజూరైన నిధులు - వ్యయాల గురించి కూడా చుక్క గంగారెడ్డి సమాచారం కోరగా ఇవ్వనందుకు గాను బుగ్గారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. మండల పంచాయతీ అధికారి విధి నిర్వహణలో భాగంగా బుగ్గారం గ్రామపంచాయతీ రికార్డుల పర్యవేక్షణ, తనిఖీ నివేదికల ప్రతులు కావాలని ఆర్టీఐ ద్వారా కోరగా సమాచారం ఇవ్వనందుకు గాను రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించారు. ఈమేరకు కూడా సంబంధిత అధికారులకు రాష్ట్ర సమాచార కమీషన్ నోటీసులు జారీ చేసిందన్నారు. ఈ మూడు కేసులపై ఈనెల 5న శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లో విచారణ జరుగనున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు.

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపి శాంతిని కాపాడాలి

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** రష్యా, ఉక్రెయిన్ యుద్ధము ఆపి శాంతిని కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సీపీఐ జనగామ జిల్లా కార్యాలయంలో



కూరపాటి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశములో ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదుల ఆధిపత్య పోరులో బలైన ఉక్రేనియన్, అమెరికా,నాటో కూటముల మాటలు నమ్మి యుద్దానికి కాలుదువ్వి, రష్యా జరిపిన యుద్ధ దాడుల్లో ఏకాకిగా మారి దెబ్బతింటున్న ఉక్రేనియన్ ను వెంటనే రష్యా, ఉక్రేనియన్ యుద్దాన్ని ఆపి శాంతిని కాపాడాలని, అణు యుద్దానికి అవకాశం ఇవ్వకుండా 3వ ప్రపంచ యుద్ధంగా మారితే ప్రపంచం నాశన మౌతుందని ఇది అందరికీ నష్టమని, ప్రపంచ మాన వాళి మనుగడ కోసం అందరూ ఆలోచించాలని అన్నారు. మనదేశం యుద్ధం విషయములో తటస్థ వైఖరి తీసుకోవడం మంచి నిర్ణయమని, శాంతి కొఱకు ప్రయత్నించాలని సూచించారు.దీని ప్రభావంతో మనదేశంలో పెట్రోల్ డీజల్ ధరలు పెరగకుండా చూడాలని,వాటిని జిఎస్టి లోకి తీసుక రావాలని, సూచించారు.యుద్ధ ప్రభావంతో ధరలు పెరిగి ప్రజలపై భారాలు పడకుండా చూడాలని కోరారు.అలాగే రాష్ట్రములో కేసీఆర్ ప్రజలకిచ్చిన డబుల్ బెడ్రూమ్‌లు, దళిత బంధు, పింఛన్స్, రేషన్ కార్డ్స్, ధరణి సమస్యలు, పరిష్కరించాలని, సీపీఐ ప్రజలకు అండగా ఉంటూ ఉద్యమం చేస్తుందని అన్నారు. మార్చి నెలలో జరిగే పార్టీ మండల మహాసభలలో, ఉద్యమ విస్తరణ,ప్రజా సమికరణతో ఉద్యమాలు పెంచడం ద్వారా ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశములో జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆఅది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, సొప్పరి సోమయ్య, రావుల సధానందం, బంటు పాండు, జీడీ ఎల్లయ్య,కెమిడి మల్లయ్య, పండుగ నిర్మల, పైసా రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలు
# తప్పనిసరిగా నమోదు చేయాలి

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** విద్యార్థులు సంపూర్ణంగా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వైద్యాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థి ఆరోగ్యపరిస్థితిని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య



ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె.) పని తీరును జిల్లా వైద్యాధికారి అధ్యక్షతన సంబంధిత డాక్టర్ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... డాక్టర్ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పాఠశాలలను సందర్శిస్తూ ప్రతి విద్యార్థి ఆరోగ్యం పరీక్షించాలని, ఆరోగ్య స్థితిగతులు సమగ్ర వివరాలతో నమోదు చేయాలన్నారు. లక్ష్యాలు కాదని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అంకిత భావంతో పనిచేయాలన్నారు. పర్యటనకే పరిమితం కారాదని పనితీరు సంతృప్తి నివ్వాలన్నారు. విద్యార్థి ఎత్తు, బరువు, ఎనీమియా వంటివే గాక చర్మం, దంతాలతో పరిక్షిస్తూ అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తూ విద్యార్థికే షీట్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించే ప్రతి అధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహి స్తారని, నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి స్కూల్, అంగన్వాడీ కేంద్రాన్ని తప్పక సందర్శిస్తానని పనితీరు మెరుగుపరుచు కోవాలన్నారు. ప్రతి మండలంలో భవిత కేంద్రాలున్నాయని వినియోగించు కోవా లన్నారు. పర్యవేక్షణ రొటీన్ వర్క్‌గా ఉండ రాదని, ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తాను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆకస్మికంగా పాఠశాలలను సందర్శి స్తానని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటానన్నారు. డాక్టర్‌లు పాటశాలలను సందర్శిస్తూ ప్రతి విద్యార్థిని పరీక్షించి ఆరోగ్య వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి మహేందర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి విద్యాశాఖ అధికారి రాము ఆర్.బి.ఎస్.కె. డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకల్లో కోలాటం ఆడిన జేపిస్సార్

**భీమదేవరపల్లి మార్చ్ 02 (ప్రజామంటలు):** మండలంలోని ప్రాచీన ఆలయం కాకతీయుల కాలంలో నిర్మితమైన త్రికుటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు తుమ్మనపల్లి



గ్రామానికి చెందిన కొలాటం బృంద సభ్యుల ప్రదర్శన పలువురిని ఆకర్షించింది. ఈ వేడుకలలో వృక్ష ప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేపిస్సార్ మాట్లాడుతూ, నేడు ఊర్లలో ఏ ఉత్సవమైనా, పండగైనా కోలాటం ఆడితే నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఆదరణ కోల్పోయిన సంప్రదాయ కళకు ఆధునికత జోడిస్తూ తుమ్మనపల్లి కొలాటం కళా బృందం ప్రాణం పోస్తున్నారని కొనియాడారు. నేటి యువత ఆసక్తితో కోలాటం నేర్చుకుని ప్రదర్శనలు ఇవ్వాలని కోరారు. కొలాటం బృంద సభ్యులతో జన్నపురెడ్డి కొలాటం ఆడారు.

**కళాకారులకు శాలువలతో సన్మానం....**

ముత్తారం గ్రామ సర్పంచ్ రేణికుంట్ల శాంతికుమార్ కొలాటం బృంద సభ్యులను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గూడూరు ప్రతాపరెడ్డి మరియు కొలాటం బృంద సభ్యులు గుండేటి చొక్కారెడ్డి, యాళ్ల వాసుదేవరెడ్డి, మాధవరెడ్డి, రమేష్, పి. శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, ప్రశాంత్, సుధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, సతీష్, రాకేష్, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా పెంబట్ల కోనాపూర్ లో జరిగిన రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించుటకు వెళ్ళిన శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్, ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థులు



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మ్మెల్యే

**మెట్ పల్లి మార్చి 03 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ మండల కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చెక్కులు పంపిణీ చేశారు. మెట్ పల్లి పట్టణానికి 56 మెట్పల్లి మండల గ్రామాలకు 80 కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయని మొత్తం 134 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఒక్కొక్కరికి లక్ష 116 చొప్పున ఒక కోటి 34 లక్షల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, ఎంపీపీ మారు సాయి రెడ్డి వార్డు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, బంగారు కళ్ళ కిషోర్, ఓజ్జల బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, భీమనాతి సత్యనారాయణ, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోరపల్లి గ్రామానికి చెందిన యం. హారిక, యం.సుమలత లకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 71 వేల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచనల మేరకు లబ్దిదారులకు చెక్కులను అందజేసిన పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి



జగిత్యాల పట్టణంలోని మిని స్టేడియంలో ఇటీవల జరిగిన 1000 మంది మహిళలతో బుల్లెట్ బండి సాంగ్ చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన పిల్లలకు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రశంస పత్రాలు అందజేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మన్ దావ వసంత




కరీంనగర్ పట్టణం జ్యోతి నగర్లోనీ బీరప్ప గుడి కమ్యునిటి హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావుకు వినతిపత్రం అందచేసిన కురుమ సంఘం సభ్యులు



కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన పెరుమాండ్ల రామస్వామి రోడ్డు ప్రమాదంలో చనిపోగా పార్టీ ప్రమాద బీమా రూ. 2 లక్షల బీమా చెక్కును చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కార్యకర్తలకు, ప్రజలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉంటానన్నారు.

## నిరుపేద మహిళకు
# కుట్టు మిషన్ అందజేత

**కరీంనగర్ మార్చి 03 (ప్రజామంటలు):** ఆలయన్స్ క్లబ్ భగత్ నగర్ ఆధ్వర్యంలో ఈ రోజు కరీంనగర్ లోని కిసాన్ నగర్ కు చెందిన నిరుపేద మహిళ రాజమణి తనకు తన కుటుంబానికి చేదోడుగా ఉండేందుకు పది వేల విలువ గల ఓవర్ లాక్ కుట్టుమిషన్ ను కరీంనగర్ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగా అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.... ఆలయన్స్ క్లబ్ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉంటూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ ప్రస్తుత తానా అధ్యక్షుడు అయిన డా. ఎలగందుల శ్రీనివాస్ ను మరియు 2022-23 సంవత్సరానికి ఆలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్-137కు గవర్నర్ గా ఎన్నికైన గాలిపెల్లి నాగేశ్వర్ ను, జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా ఎన్నికైన చీకోటి శ్రీనివాస్ గాంధీ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమార స్వామి, సిద్దుల బాలకృష్ణ, చీకోటి శ్రీనివాస్ గాంధీ, మొగులోజు సత్యాచారి, శీలం సత్తయ్య, పిఆర్వో పండుగ నాగరాజు, ప్రభాకర రెడ్డి, సుధాకర్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, నగేష్, కృష్ణ, రాజిరెడ్డి, శ్రీనివాసరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# రాజధానిపై ఇక అడుగు పడాలి !

రాజధాని అమరావతి విషయంలో గత మూడేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. ఈ మూడేళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్ధిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. అలాగే రాజధాని లేకుండా మూడేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్నా..సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. ఇప్పటికైనా అమరావతిని కొననసాగించి తోణఱ కార్యక్రమాలు చేపట్టాలి. హైకోర్టు తీర్పును స్వాగతించాలి. ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. తాజాగా హైకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. అలాగే మూడు రాజధానుల పాట పాడుతున్న మంత్రులకు ,ఎమ్మెల్యేలకు గుణపాఠం కావాలి. మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దు పిటిషన్లపై ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో దీనిపై సమగ్ర చర్చ చేసి కనీసం ఈ రెండేళ్లయినా ప్రజా సంక్షేమం కోరి పాలన చేయాలి. సీఆర్‌డీఏ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి. మూడునెలల్లో ప్లాన్‌ను పూర్తిచేయాలని, ఒప్పందం ప్రకారం 6 నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించాలని, 3 నెలల్లో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరిచిన ప్లాట్లు ఇవ్వాలంది. అభివృద్ధి పనుల పై ఎప్పటికప్పుడు కోర్టుకు నివేదిక ఇవ్వాలని, రాజధాని అవసరాలకు తప్ప ఇతర అవసరాలకు భూమి తనఖాకు వీల్లేదని కోర్టు వెల్లడించింది. రాజధానులు, సీఆర్డీఏ రద్దు పిటిషన్లపై హైకోర్టు గురువారం సంచలన తీర్పునిచ్చింది. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని, 3 నెలల్లోపు వాటాదారులకు ప్లాట్లు నిర్ణయించాలంది. 6 నెలల్లోపు ప్లాట్లకు మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలి. ఉన్నది ఉన్నట్లుగా మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలంది. రాజధానిపై ఎలాంటి చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి లేదని పేర్కొంది. కొంతమంది న్యాయమూర్తులు ఈ కేసులు విచారించొద్దన్న పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఇకపోతే మరో శుభవార్త ఏంటంటే రాజధాని కోసం కేంద్రం కూడా బడ్జెట్‌లో నిదులు కేటాయించింది. ఒకరోజు ముందు ఈ వార్త రాగానే హైకోర్టు తీర్పు కూడా వచ్చింది. ఈ క్రమంలో జగన్ పట్టుదలకు పోకుండా ప్రజలకోసం పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సచివాలయ నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. రూ.1214.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన కేంద్రీయ సచివాలయం కోసం ఈ కేటాయింపులు చేసింది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతే నని కేంద్రం కూడా గుర్తించింది. అలాగే... అమరావతి లో రూ.6.69 కోట్ల వ్యయంతో జనరల్ పూల్ ఆఫీస్ అకామిడేషన్ కోసం భూమి కొనుగోలుకు కూడా కేంద్రం నిధులు కేటాయించింది. దీని కోసం గత ఆర్థిక సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం రూ. 4.48 కోట్లను వెచ్చించింది. రూ. 1126.55



కోట్ల వ్యయంతో నిర్మించాల్సిన జనరల్ పూల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల కు సైతం రూ.లక్ష కేటాయించడం గమనార్హం. దీనికి సంబంధించి భూ కొనుగోలుకు ఇప్పటి వరకు కేంద్రం రూ. 18.03 కోట్లు ఖర్చు చేసింది. అకౌంటెంట్ జనరల్ సిబ్బంది నివాస భవనాల నిర్మాణానికీ కూడా నిధులు కేటాయించింది. విజయవాడ, విశాఖపట్నంలో హాలిడే హోమ్ నిర్మాణానికి, విశాఖలో 806 జీపీఆర్‌ఏ నివాసాల నిర్మాణానికి, అందుకు భూములు కొనుగోలుకు, విజయవాడలో సీజీవో కాంప్లెక్స్ నిర్మాణానికి నామమాత్రంగా రూ.లక్ష చొప్పున కేంద్రం కేటాయించింది. ఈ క్రమంలో ఇంతకాలంగా గందరగోళం తొలగడం లేదు. అమరావతి అక్కడే ఉంటుందా లేకపోతే తరలిస్తున్నారా? మరోచోట దీని నిర్మాణం చేస్తారా అన్నది వైఎస్ జగన్ ప్రభుత్వం నుంచి మూడేళ్లుగా ఎలాంటి సంకేతాలు రాలేదు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్నరీతిలో మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏమీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయితే దీనిపై ఇంతగా గందగోళం చెలరేగడానికి కారణం నూటికి నూరుపాళ్లు ప్రభుత్వానిదే తప్పు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు.

రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, టిడిపిలో ఉన్న పెద్దలకు లబ్ది కలిగించే విధంగా వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి అయ్యాక ఆయన ప్రకటించిన విషయం విదితమే. ఇప్పటి వరకూ రాజధాని అమరావతిలో సుమారు 23 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులు వివిధ దశల్లో వున్నాయి. అమరావతి పరిధిలో టిడిపి నేతలు, ఆ పార్టీ అనుయాయులు కొందరు అప్పట్లో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా అధికార పార్టీవారు చేస్తూ వచ్చారు. కానీ ఏదీ నిరూపించ లేక పోయారు. పరిపాలనా కేంద్రమైన రాజధాని విషయంలో అస్పష్టత ఎప్పటికీ మంచిది కాదు. దీంతో పెట్టుబడి పెట్టాలనుకున్న వారు వెనక్కి పోయారు. ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంటనే స్పష్టం చెయ్యాలి. హైకోర్టు తీర్పు మేరకు నడుచుకోవాలి. నాయకుడిగా జగన్ ఉన్నత విలువలు నెలకొల్పాలి. అలాగే కేంద్రంతో పోరాడి విభజన సమస్యలను సాధించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# సమయానుకూలం

రాఖీ పున్నమి దగ్గర పడుతోంది. ప్రతి యేడు అన్న మస్కట్ లో ఉన్నా ప్రత్యేకంగా వచ్చి మరీ రాఖీ కట్టించుకుని పోయేటోడు. ఈ సారి పరిస్థితి ఏందో అర్థం గావటం లేదు. మాయదారి కరోనా జేయబట్టి ఎక్కడికక్కడ విమానాలు నిలిచిపోయే. మనుషులు ఒకళ్ళ నొకళ్ళు చూసుకోనుడే కరువైపోయే. పిల్లలు కూడా ఎంత సంబరంగా ఉండేటోల్లు. మామ వస్తే బొమ్మలు తెస్తాడు. చాక్లెట్లు తెస్తాడు అని మురిసేటోళ్ళు. బళ్ళు లేకపోయే. సంబరాలు లేకపోయే పండుగలు, పబ్బాలు లేకపోయే. ఏందీ బతుకు అర్థమయిత లేదు" అనుకుంటూ ఆలోచించుకుంటూ ఎంత సేపుండి పోయిందో తెలీలేదు పక్కింటి వనజ వచ్చి చేటలో బియ్యం పోసుకొని ఏమాలోచిస్తున్నావు అనేదాకా.

కృష్ణవేణి, వనజలది ప్రక్క ప్రక్క ఇల్లే. ఇద్దరి భర్తలు



స్వర్ణకారులే. ప్రపంచీకరణ వల్ల ఇద్దరి కుటుంబాలు అంతంత మాత్రంగా సాగుతుండేవి. ఇప్పటి కరోనా దెబ్బకు ఆ కాస్తా బందైపోయింది. పెళ్ళిళ్ళకు ముహూర్తలే లేవు. చచ్చిపోయినోళ్ళకు కర్మకాండలు లేవు. కృష్ణవేణి భర్త బంగారు ఆభరణాలు తయారు చేస్తాడు. అసలే అంతంత మాత్రంగా తాళిబొట్లు, ఉంగరాలు, ముక్కు పోగులు చేయించుకునే వాళ్ళు కూడా లేరు కరోనా దెబ్బకు. అదేంటో రిజిస్ట్రార్ ఆఫీసు పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారంట తినడానికి తిండి లేక పిల్లలు గోల పెడుతున్నారు.

వనజది అదే పరిస్థితి. ఆమె భర్త శ్రీకాంతా చారి పంతులు. పెళ్ళిళ్ళ వంటి పెద్ద కార్యాలకు పిలవకపోయినా తద్దినాలు పెట్టుకు బతుకుదామన్న అది లేదు. ఇళ్ళలో చనిపోయినప్పుడు 11 రోజుల కార్యక్రమాలు చేయటానికి కొడుకులు కొట్టుకుంటున్నారు. అసలు బతికున్నపుడు వాళ్ళకు తిండి పెట్టడమే దండగ అనుకునే రోజులాయె. ద్వాదశ దినకర్మలకే దిక్కులేక పోతే తద్దినాలు ఎవరూ పెట్టేది. అసలు పరిస్థితి ఇలాగుంటే కరోనా కాలంలో శాస్త్రీయంగా జరిగే తంతులే లేవు. జేసిబి లలో శవాలను పూడ్చి పెట్టడమేనాయె.

కృష్ణవేణి చేటలో బియ్యం చూస్తూ ఈ కాసిని అయిపోతే ఏం చేయాలా అని ఆలోచిస్తున్నది. అప్పుడే వనజ వచ్చి " వదినా మామూలు పరిస్థితుల్లో మన ఇంటి ఆడవాళ్ళు గడప దాటి బయట అడుగు పెట్టరు. కానీ ఇలా కడుపులు మాడ్చుకోవడం కంటే మనమన్నా ఏదైనా పని దొరుకుతుందేమో చూద్దామా? అడిగింది కృష్ణవేణిని.

' మనకేం పనులోచ్చు వనజ. మనం చదివిన పదో తరగతికి ఉద్యోగాలేవరిస్తారు. అసలు ఉద్యోగాలిచ్చేదేవారు కరోనా కాటుకు' అన్నది కృష్ణవేణి. "నేను చెప్తా గదా! మన వీధి చివరి సూపర్ మార్కెట్ లో బియ్యం, కంది పప్పు సరుకుల్ని రాళ్ళు మట్టి బెడ్డలు లేకుండా చెరగటానికి ఆడవాళ్లు కావాలన్నారు. మనిద్దరం వెళదాం. సంప్రదాయాన్ని పక్కన పెట్టి కష్ట పడి పనిచేసుకుందాం. కష్టకాలంలో కుటుంబాలను ఆదుకుందాం" అన్నది వనజ. ఇద్దరూ సరేనని అనుకోని, రేపటి నుంచి పనిలో కెళ్ళాలని నిర్ణయించుకున్నారు. సమయానుకూలంగా పనులు చేసుకోవాలి.

డా.. కందేపి రాణీప్రసాద్

# మార్చి 10 తరవాతే అడుగులు

## విపక్షాల ఐక్యతకు అదే డెడ్‌లైన్

## బిజెపి ఓడితేనే విపక్షాలకు ఆయువు

## ఐదు రాష్ట్రాల ఫలితాల కోసం ఎదురుచూపు



న్యూఢిల్లీ,మార్చి3 : ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఫలితాల తరవాత విపక్షాల ఐక్యతపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ సిఎం కెసిఆర్ ఢిల్లీలో మకాం వేసినా..పికె సలహాలు ఇచ్చినా యూపిలో బిజెపికి ప్రతికూల ఫలితాలు వస్తేనే వీరి ఫ్రంట్ ముందుకు సాగుతుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా ఉంటే తప్ప కెసిఆర్ దూకుడు పెంచే అవకావం రాదు. అప్పుడే దేశంలో విపక్ష ఫ్రంట్ ఏర్పడడానికి అవకావం ఉంటుంది. దానికి తెలంగాణ వేదిక కానుంది. తెలంగాణ సీఎం కేసీఆర్ బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేసే పనిలో వున్నారు. వీరందరి సమావేశానికి ముహూర్తం కూడా అప్పుడే ఖరారు అవుతుంది. పదిన ఫలితాలు వచ్చిన తరవాతనే విపక్ష పార్టీల హడావిడి మొదలవుతుంది. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాతే ప్రాంతీయ పార్టీల భేటీ జరిగే అవకాశం ఉంటుంది. ప్రాంతీయ పార్టీల సమావేశానికి ఢిల్లీ వేదిక కానుంది. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు ప్రయత్నాలు అప్పుడే మొదలవుతాయి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా అప్పుడే మొదలవుతుంది. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాయి.

ఇప్పటికే టీఆర్‌ఎస్, టీఎంసీ,డీఎంకే, ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కలసి ముందుకు నడవాలని నిర్ణయించాయి. ఈ దిశగా గట్టి ప్రయత్నాలు చేపట్టాయి. ఇందులో భాగంగా త్వరలో ప్రాంతీయ పార్టీల నేతలతో భేటీ అయ్యేందుకు కెసిఆర్ అడుగు వేశారు. తాజాగా ఆయన ఢిల్లీలోనే మకాం వేశారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు జరుగుతుంది. ఇందుకోసం ప్రశాంత్ కిశోర్ కూడా ఎజెండా ఖరారు చేసే పనిలో పడ్డారని సమాచారం.

దేశంలో 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్చి 10న వెలువడుతాయి. ఈ ఎన్నికల్లో బీజేపీకి సానుకూలంగా ఫలితాలు ఉండకపోవచ్చని బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. అయినా ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతనే ప్రాంతీయ పార్టీల సమావేశం ఉండే అవకాశాలు ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ఎన్నికల్లో బీజేపీ ఆశిస్తున్న ఫలితాలు రాకపోతే..ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం ఉంది. తెలంగాణ సీఎం కేసీఆర్, ఢిల్లీ సీఎం కేజ్రివాల్, తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాకరే లాంటివారు బీజేపీయేతర ఫ్రంట్ వైపు అడుగులు వేస్తున్నారు.

# భారతీయ గ్రంథాలు కీర్తి సంకేతాలు

## కరీంనగర్ పుస్తక మేళా సందర్భంగా...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బుక్ ఫేర్, తెలంగాణ బుక్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిరావు పూలే పార్క్ లో మార్చి 2 నుంచి 8వ తేదీ పుస్తక ప్రదర్శన (బుక్ ఫెయిర్) నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ప్రోత్సాహం వల్ల కరీంనగర్ లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో 50 స్టాళ్లలో 20 వేల పుస్తకాలను విద్యార్థులు, మహిళలు, ప్రజలు తిలకించి తమకు నచ్చిన ఏదైనా ఒక పుస్తకం కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. ఈనెల 4వ తేదీన సాహిత్య అకాడమీ పక్షాన అన్ని పాఠశాలల్లో మన ఊరు – మన చెట్లు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం సాహితీ కార్యక్ర మాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలంగాణ వంటకాల స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారు.

"అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగా లు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువ గలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది.

గ్రంధానికి వయసు అనేది లేదు. అపౌరు షేయాలని భావించే వేదాలు మొదలు కుని, 2300ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టా ధ్యాయి', పతంజలి 'యోగ శాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాధా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి.

గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళ పత్ర, బూర్జ పత్ర, తామ్ర పత్ర, చర్మ పత్ర రూపాలలో ఉన్నవి శిథిలాలైతే, తిరిగి ప్రతి లేఖనా లవుతాయి. మనిషి అజ్ఞానం తోనో , తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా.

భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీ యులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించ డానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్టాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడ డానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్థాన త్రయం, భారత భాగవత రామాయ ణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంధాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించుకున్నాక, ప్రపం చంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం.



ప్రాచీన తాళపత్ర గ్రంధాలు నలంద, తక్షశిల తదితర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన.

ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహుకష్టంతో కూడుకునేది.

గురువుకు ప్రాధాన్యత ఉండడం వల్లే గురు: బ్రహ్మ, గురుర్విష్ణు అన్న సూక్తి పుట్టుకొచ్చింది. దానిని ప్రసుతం గ్రంథా నికి వర్తింప చేయవచ్చు. గ్రంథా లయం అందుబాటు వల్ల దూరవిద్యా విధానం కూడా అమలు లోనికి వచ్చింది. ముద్ర ణా యంత్రాల ఆధునీకరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అందమైన ముద్ర ణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు'' ఉపయోగ పడుతున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు.

గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతు న్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథం లోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది.

అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ముద్రణ వల్ల గ్రంథానికి విలువ ఏర్పడింది కనుక, డిమాండును బట్టి, వ్యాపారాత్మకత కారణంగా అధిక ధరల ప్రపంచం ఏర్పడుతున్నది.

తొలి హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1985లో హైదరాబాద్ లోని అశోక్ నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగింది. అనంతరం నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ తదితర ప్రాంతాల్లో బుక్ ఫెయిర్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ కళా భారతి (ఎన్టీఆర్ గ్రౌండ్స్)లో పుస్తక ప్రదర్శన నిరంతరం కొనసాగుతోంది.

బహు భాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే కదా. అందుకే చాలా మందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జాతరలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండు వగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే కరీంనగర పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచి పోలేని అనుభూతులను మిగులు స్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# భారీగా తగ్గుముఖం పట్టిన కరోనా

న్యూఢిల్లీ,మార్చి3 : దేశంలో కరోనా థర్డ్‌వేవ్ అనంతరం కేసుల సంఖ్య భారీగా తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో మంగళవారం స్వల్పంగా పెరిగిన కేసుల సంఖ్య.. బుధవారం స్వల్పంగా తగ్గింది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6,561 కరోనా కేసులు నమోదయ్యాయి. బుశారం నాటికంటే కేసుల సంఖ్య భారీగా తగ్గింది. వేయి మేర కేసులు తగ్గాయి. దీంతోపాటు.. ఈ మహమ్మారి కారణంగా నిన్న 142 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ గురువారం ఉదయం హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం దేశంలో డైలీ పాజిటివిటీ రేటు 1 శాతానికి తక్కువగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. దేశంలో ప్రస్తుతం 77,152 (0.20?) కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. తాజాగా నమోదైన గణాంకాల ప్రకారం.. దేశంలో మహమ్మారి కేసుల సంఖ్య 4,29,45,160 కి పెరిగాయి. దీంతోపాటు ఈ మహమ్మారితో ఇప్పటివరకు 5,14,388 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. కాగా.. కరోనా మహమ్మారి నుంచి 14,947 మంది బాధితులు కోలుకున్నారు. వీరితో కలిపి కోలుకున్న వారి సంఖ్య 4,23,53,620 కి చేరింది. ప్రస్తుతం దేశంలో రికవరీ రేటు 98.62 శాతానికిపైగా ఉంది. వరుసగా 25 రోజుల నుంచి లక్షకు దిగువన కేసుల సంఖ్య నమోదవుతోంది.

## ఉక్రెయిన్ పరిస్థితులపై విదేశాంగ శాఖ చర్చలు

మొదటిపేజీ తరువాయి..

విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా.. శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదితో పాటు ఇతరులు హాజరయ్యారు. ఉక్రెయిన్‌లో భారత విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలు.. ప్రభుత్వం చేపడుతున్న చర్యలను శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశం అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు. తాము అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి జైశంకర్‌తో సహా అతని టీమ్ సభ్యులు అద్భుతంగా సమాధానాలు ఇచ్చారని, తమ సూచనలను కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర విదేశాంగ విధానం స్పిరిట్ అచ్చు ఇలాగే ఉంటుందంటూ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని థరూర్ మెచ్చు కున్నారు. ఆరు రాజకీయ పార్టీల నుంచి తొమ్మిది మంది సభ్యులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ రాహుల్ గాంధీ, విదేశాంగ శాఖ మాజీ మంత్రి, ఎంపీ ఆనంద్ శర్మ, నేను హాజరయ్యాం. స్నేహపూర్వక వాతావరణంలో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. దేశం విషయానికి వస్తే.. మనమందరం ఒక్కటే అంటూ శశిథరూర్ ట్వీట్ చేశారు. ఇక ఇదే సమావేశంపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ట్వీట్ చేశారు. ఉక్రెయిన్ విషయంలో విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో సలహాలు, సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. చర్చ అద్భుతంగా జరిగింది. వ్యూహాత్మక, మానవ కోణంలో ఉక్రెయిన్ విషయంపై చర్చించాం. ఉక్రెయిన్ నుంచి భారతీయులను తిరిగి తీసుకువచ్చే ప్రక్రియలో కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు అందరూ మద్దతిచ్చారు అంటూ జైశంకర్ ట్వీట్ చేశారు.

## రియల్టర్ల కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు

**మట్టారెడ్డి గ్యాంగ్ ఇద్దరిని చంపిందని నిర్ధారణ**
**వివరాలు వెల్లడించిన రాచకొండ కమిషనర్ భగవత్**

హైదరాబాద్,మార్చి3: తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కాల్పుల కేసును రాచకొండ పోలీసులు ఛేధించారు. రెండు రోజుల వ్యవధిలో కీలక నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రియల్టర్లు శ్రీనివాసరెడ్డి, రాఘవేందర్ రెడ్డి లను దుండగులు ఇబ్రహీంపట్నం కర్ణగూడ వద్ద తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ జంట హత్యల కేసులో మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు రాచకొండ పోలీసులు



తెలిపారు. మట్టారెడ్డి గ్యాంగ్ ఈ హత్యలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇబ్రహీంపట్నం కాల్పుల కేసులో ఆరుగురిని అరెస్ట్ చేశామని రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ తెలిపారు. పరారీలో మరో ఇద్దరు ఉన్నారన్నారు. నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. మార్చి 1న ఇబ్రహీంపట్నంలో కాల్పులు జరిగాయని తమకు ఫిర్యాదు వచ్చిందన్నారు. రియల్ ఎస్టేట్ శ్రీనివాస్ రెడ్డి స్పాట్‌లో చనిపోయాడన్నారు. మరో రియల్ ఎస్టేట్ వ్యాపారీ రాఘవేందర్ రెడ్డి హాస్పిటల్‌లో మృతి చెందాడన్నారు. లేక్ వ్యూ వెంచర్ ప్లాట్స్ గొడవలో ఈ కాల్పులు జరిగాయని తెలిసిందన్నారు. సైంటిఫిక్ ఆధారాలతో, సీసీ ఫుటేజ్, సీడీఅర్ అనాలిసిస్‌తో కేసును ఛేదించామన్నారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించామని సీపీ పేర్కొన్నారు. సుపారీ గ్యాంగ్ సాయంతో మట్టారెడ్డి ఈ హత్య చేయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో మట్టారెడ్డి, నవీన్ తోపాటు మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. అల్మాస్‌గూడకు చెందిన శ్రీనివాస్ రెడ్డి రెండు నెలల క్రితం ఇబ్రహీంపట్నంలో రాఘువేందర్ రెడ్డితో కలిసి పదెకరాల ల్యాండ్ కొన్నాడు. కానీ అప్పటికే ఆ భూమి తనదేనంటూ మట్టారెడ్డి కబ్జా చేశాడు. ఈ విషయంలో వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శ్రీనివాస్, మరో వ్యక్తితో కలిసి సైట్ దగ్గరికి వెళ్లగా, అక్కడే ఉన్న మట్టారెడ్డితో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మట్టారెడ్డి, అతని అనుచరులు శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి పై కాల్పులు జరిపారు.

## చమురు ధరలపై యుద్ధ ప్రభావం

**భారీగా పెరుగుతాయంటూ ప్రచారం**
**బ్యారెల్ క్రూడ్ ధర 117 డాలర్లకు చేరిక**

న్యూఢిల్లీ,మార్చి3: ముడి చమురు ధరల పెరుగుదల భారీగా ప్రభావం చూపనున్నది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికే దేశంలో రికార్డు స్థాయికి ఇంధన ధరలు చేరగా.. గత నాలుగు నెలల కింద కేంద్రం సుంకం తగ్గించింది. అప్పటి నుంచి ఇప్పటి ధరలు స్థిరంగా కొనసాగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం ముడి చమురు ధరలు పెరుగుతున్నా ఇప్పటి వరకు కంపెనీలు ధరలు పెంచలేదు. అయితే, ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలే కారణమని తెలుస్తున్నది. ఈ నెల 7న జరిగే పోలింగ్ అనంతరం, లేదంటే 10న ఎన్నికల ఫలితాల తర్వాత ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పలు నివేదికలు పేర్కొన్నాయి. ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్‌పై గరిష్ఠంగా రూ.9 వరకు పెంచే అవకాశం ఉంది. ఒకేసారి ధరలు పెంచలేమని, కొద్ది రోజుల్లో కొద్ది కొద్దిగా పెంచే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మరింత తీవ్రరూపు దాలుస్తున్నది. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ప్రారంభమై ఎనిమిది రోజులకు చేరింది. యుద్ధం ప్రభావం ముడిచమురుపై పడుతున్నది. దీంతో గురువారం అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర దశాబ్దంలో గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. ప్రస్తుతం ధర బ్యారెల్‌కు 117 డాలర్లకు చేరుకుంది. బ్రెంట్ కూడాయిల్ పైపైకి వెళ్తుండడంతో దేశంలో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇదిలా ఉండగా.. రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నా ఒపెక్ దేశాలు చమురు ఉత్పత్తిని పెంచకూడదని నిర్ణయించాయి. ఇది కూడా ముడి చమురు రేటు పెరగడానికి ఇదో కారణం. బ్రెంట్ క్రూడ్ ధర గురువారం 117 డాలర్లకు పెరగ్గా.. మరో వైపు డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు 2.67శాతం పెరిగి 113.6 డాలర్లకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ధర గరిష్ఠంగా పెరగడం 2011 తర్వాత ఇదే తొలిసారి. ఏడాది ప్రారంభంలోనే ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. గురువారం పదేళ్ల రికార్డును బద్దలు కొడుతూ గరిష్ఠ స్థాయికి చేరింది. బ్రెంట్ క్రూడ్ ధర 2014 తర్వాత తొలిసారిగా బ్యారెల్‌కు 100 డాలర్లు దాటింది. గత నాలుగు నెలలుగా క్రమంగా పెరుగుతూ వస్తున్నది. బ్రెంట్ క్రూడ్ ధర డిసెంబర్‌లో 10.22శాతం, జనవరిలో 17శాతం, ఫిబ్రవరిలో 10.7శాతం, మార్చిలో ఇప్పటి వరకు 16శాతానికిపైగా పెరిగింది.

## డబుల్ ఇళ్లతో మిమ్ములను
# కోటీశ్వరులను చేశాం

మొదటిపేజీ తరువాయి..

మీ అందర్నీ కేసీఆర్ కోటీశ్వర్లను చేశారు. ఈ ఇండ్లను అమ్మే ప్రసక్తే లేదు. ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదేనని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ మారేడ్‌పల్లిలో నిర్మించిన వరకు ఖర్చు అవుతోంది. ఇండ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ ఉదయం ట్విట్టర్‌లో ఈ ఫోటోలు పెడితే మిగతా రాష్ట్రాల ప్రజలు విపరీతంగా స్పందింస్తున్నారు. తమకు కూడా ఇలాంటి ఇండ్లు కట్టించే సీఎం ఉంటే బాగుండు అని అంటున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మాకుంటే బాగుండు అని అంటున్నారు. రూపాయి కూడా తీసుకోకుండా ఇలాంటి ఇండ్లు కట్టిస్తున్నారా అని సీఎం కేసీఆర్‌ను ప్రశంసిస్తున్నారు. ఇల్లు కట్టి చూడు పెళ్లి చూసి చూడు అని పెద్దలు అంటుంటారు. అలా కేసీఆర్ డబుల్





468 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే సాయన్న కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అత్యంత విలువైన 5 ఎకరాల 18 గుంటల స్థలంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించామని తెలిపారు. ఈ భూమి ధర గజానికి రెండున్నర లక్షలు ఉంటుందన్నారు. రూ. 350 కోట్ల విలువ చేసే ఈ స్థలాన్ని హౌసింగ్ బోర్డు నుంచి జీహెచ్ఎంసీకి అప్పగించారు. ఇక్కడున్న నిరుపేదలకు ఇండ్లు కట్టించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఆ మేరకు ఇండ్ల నిర్మాణం జరిగింది. ఈ ఇల్లును ఒక ప్రయివేటు బిల్డర్ నుంచి కొంటే రూ. 70 లక్షల నుంచి రూ. కోటి బెడ్రూం ఇండ్లు కట్టిస్తున్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇండ్లను నిర్మించి ఇస్తున్నాం. ఈ ఇండ్లు బ్రహ్మాండంగా ఉన్నాయని లబ్దిదారులు సంబురంగా చెప్తున్నారు. ఇంతకు మించిన తృప్తి రాజకీయంలో దేనితో కూడా రాదు. కడుపు నిండినంతా పనైంది. సీఎం కేసీఆర్‌కు తప్పకుండా రుణపడి ఉంటాం. మీ అందర్నీ కేసీఆర్ కోటీశ్వర్లను చేశారు. ఈ ఇండ్లను అమ్మే ప్రసక్తే లేదు. ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. విద్యుత్, నీటి సరఫరా ఏర్పాటు చేశామన్నారు. ఈ కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి అని కేటీఆర్ సూచించారు.

# తెలంగాణ వ్యాప్తంగా 5నుంచి హెల్త్‌ప్రొఫైల్

## ఆశాలకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చాం.. జీతాలు పెంచాం

### గర్భిణుల ఆరోగ్య జాగ్రత్తలు వారే చూసుకోవాలి

### సిజేరియన్లు జరక్కుండా చైతన్యం చేయాలి

### శివాజీ పోరాటస్ఫూర్తి ఆదర్శంగా తెలంగాణ

### నిర్మల్ పర్యటనలో మంత్రి హరీష్ రావు



నిర్మల్,మార్చి3: తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 5 నుంచి హెల్త్ ప్రొఫైల్‌ను ప్రారంభిస్తున్నామని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు తెలిపారు. నిర్మల్‌లో పట్టణంలో పర్యటించిన మంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆషాలతో సమావేశంతో పాటు,బాసరలో శివాజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడాతూ రాష్ట్రంలో ఆశాలకు వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఆశాలకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చామన్నారు. డెలివరి, గర్భిణీ విషయంలో ఆశవార్కర్లకు మంచి గౌరవ ఉందన్నారు. నిర్మల్‌లో ప్రయివేట్ ఆసుపత్రిలో 95శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేయాలని ఆయన సూచించారు. అనవసరంగా ఆపరేషన్ చేసి బిడ్డకు, తల్లికి అన్యాయం చేయకండని ఆయన హితవు పలికారు. నార్మల్ డెలివరీ మీద ఆశాలు, ఏఎన్ఎంలు అవగాహనా కల్పించాలన్నారు. ఈ మధ్యకాలంలో ఆధునిక జీవన శైలి కారణంగా తెలంగాణలో బీపీ, షుగర్ రోగాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా జీతం ఉందన్నారు. ప్రధానమంత్రి ఉన్న రాష్ట్రంలో అంగన్‌వాడీలకు 7,800 వేతనం ఇస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో మందులకు కొరత లేదన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్నారు. తెలంగాణకు 17మెడికల్ కాలేజీలు వచ్చాయని ఆయన తెలిపారు. అంతకుముందు మంత్రులు హరీశ్ రావు, ఇంద్రకరణ్ రెడ్డిలు గురువారం బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వీరికి తీర్థ ప్రసా దాలను అందజేసి, ఆశీర్వదించారు. మంత్రుల వెంట ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, తదితరులు ఉన్నారు. బాసరలో జంక్షన్‌లో శివాజీ విగ్రహాన్ని మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యుద్ధ నైపుణ్యం, పరిపాలన తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. బాసర జంక్షన్‌లో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పరిపాలన, యుద్ద నైపుణ్యంలో అన్నింటా శివాజీ ఆదర్శమని కొనియాడారు. మత సామర్యాన్ని చాటారు. ప్రజలే ప్రభువులుగా ఆయన పాలన సాగిందన్నారు. శివాజీ ఎన్నో యుద్దాలు చేసినా హింసను ప్రోత్సహించ లేదు.. పవిత్ర స్థలాలు ధ్వంసం చేయలేదని హరీశ్‌రావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడంలో శివాజీని స్ఫూర్తిగా తీసుకున్నారని పేర్కొన్నారు. అహింసా మార్గంలో 14 ఏండ్లు కేసీఆర్ పోరాటం చేసి.. తెలంగాణ సాధించి.. అద్భుత పాలన అందిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలు ఇక్కడి పథకాలు అమలు చేయాలని అక్కడి ప్రభుత్వాన్ని అడుగుతున్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. శివాజీ విగ్రహావి ష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, వేణుగోపాలచారి, ఇతర ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## వైఫై హాట్‌స్పాట్‌లకు పీఎం వాణి

### టెలికం సలహాదారు అశోక్ కుమార్

హైదరాబాద్,మార్చి3: దేశంలో లక్షలాది వైఫై హాట్ స్పాట్ లను సృష్టించేందుకు 'పిఎమ్ వాణి' ప్రాజెక్టు వీలు కల్పిస్తుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల టెలికం సలహాదారు అశోక్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ లోని డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికమ్యునికేషన్ కార్యలయంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ వైఫై యాక్సెస్ నెట్ వర్క్ ఇంటర్ ఫేజ్ (పిఎమ్ వాణీ) - బిజినెస్ ప్రమోషన్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను అశోక్ కుమార్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు బ్రాడ్ బ్యాండ్ ను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు పిఎమ్ వాణి ఉపకరిస్తుందని తెలిపారు. పబ్లిక్ డేటా ఆఫీస్ (పీడీఓ)లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మొబైల్ డేటాతో పని లేకుండానే ప్రజలకు ఇంటర్ నెట్ అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికమ్యునికేషన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (టెక్నాలజీ) కె. రాజశేఖర్ మాట్లాడుతూ, 'పిఎంవాణి'గా వ్యవహరించే ఈ పబ్లిక్ వైఫై యాక్సెస్ నెట్ వర్క్ ఇంటర్ ఫేజ్ లో భాగంగా పబ్లిక్ డేటా ఆఫీస్ (పీడీఓ), పబ్లిక్ డేటా ఆఫీస్ అగ్రిగేటర్లు (పీడీఓఏ) వివిధ వర్గాల భాగస్వామ్యంతో ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికమ్యునికేషన్ కృషి చేస్తుందని తెలిపారు.'పిఎమ్-వాణి'

## మహిళాబంధు కేసీఆర్ పేరుతో
# ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

నేరుగా వెళ్లి కలవాలన్నారు. అనంతరం లబ్దిదారులతో ముచ్చటించి, సెల్ఫీలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా 8న నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ చెప్పారు. గతంలో పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రైతుబంధు వారోత్సవాలతో పాటు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా తన రాజకీయ అనుభవంలో ఎదురైన క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం ఇస్తున్న గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కేటీఆర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సమస్యలకు అద్భుతమైన పరిష్కారం చూపిస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేశారని కొనియాడారు. అందులో భాగంగానే మహిళా సంక్షేమానికి సంబంధించి అపూర్వమైన కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపట్టింద న్నారు. ఆడబిడ్డలకు నీటి కష్టాలను దూరం చేసేందుకు మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసి, విజయవంతం చేశారు. మాతా శిశు సంరక్షణ కోసం కేసీఆర్ కిట్ పథకం అమలు చేశామన్నారు. ఈ పథకం అమలుతో మాతా శిశు మరణాలు తగ్గాయి.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సురక్షిత ప్రసవాలు పెరిగాయని కేటీఆర్ గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి కార్యక్రమం ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ఇప్పటిదాకా సుమారు 10 లక్షల 30 వేల మంది లబ్దిదారులకు రూ. 9,022 కోట్లను పెళ్లి కానుకగా అందజేశామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నది. వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్నదని తెలిపారు. మహిళా సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా షీటీమ్స్, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. విద్యాశాఖలోనూ అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, బాలికలకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశామని తెలిపారు. 70 లక్షల హెల్త్, హైజిన్ కిట్లను విద్యార్థినులకు అందించామన్నారు. ఇతరులు బేటీ బచావో బేటీ పడావో అంటూ కేవలం నినాదాలు ఇస్తున్న సమయంలో నిజంగా విద్యార్థులను చదివించి, సంరక్షిస్తున్న ప్రభుత్వం మనదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనూ మహిళల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని కేటీఆర్ తెలిపారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

### పబ్లిక్ సర్వెంట్లపై అవాస్తవాలు మాట్లాడడం సరికాదు

### తానుజారిపడి భుజం ఎముక చిట్లడంతో రెస్ట్ తీసుకుంటున్నా

### రేవంత్ వ్యాఖ్యలను ఆక్షేపించిన డీజీపీ మహేందర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి3: తనను ప్రభుత్వం బలవంతంగా సెలవుపై పంపించిందంటూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా శాఖ అధ్యక్షులు,రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు ఏమాత్రం వాస్తవం కాదని డిజిపి మహేందర్ రెడ్డి అన్నారు. మా ఇంట్లో జారిపడిన సంఘటనలో నాకు ఎడమ భుజం పైన బోన్ చిట్లిందని అన్నారు.
మూడు చోట్ల ఫ్రాక్చర్ జరిగాయని ఎక్స్ -రే, సి.టీ. స్కాన్, ఎం.ఆర్.ఐ లలో తేలింది. దీనితో, భుజం కదలకుండా కట్టు కట్టడం జరిగిందన్నారు. విరిగిన బోన్ మానేందుకు పూర్తి స్థాయిలో విశ్రాంతి అవసరమని డాక్టర్లు సూచించినందునే ఫిబ్రవరి 18 వ తేదీ నుండి మార్చి 4 వతేదీ వరకు సెలవులో వెళ్లడం జరిగింది.
తిరిగి, వైద్యుల సలహా మేరకు విధుల్లో జాయిన్ అవడం జరుగుతుంది. ఈ మేరకు రోజూ భుజానికి అవసరమైన వ్యాయామం, ఫిజియోథెరపీ, మందులను వాడడం జరుగుతోంది.ఈ వాస్తవాలు తెలుసుకోకుండా తనను ప్రభుత్వం బలవంతంగా సెలవులో పంపించిందంటూ తప్పుడు, బాధ్యతా రహిత ప్రచారం చేయడం పట్ల డిజిపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఒక రాష్ట్ర పార్టీ నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి అవాస్తవాలు ప్రచారం చేయడం భావ్యం కాదు. తమ రాజకీయ అవసరాలకు ప్రభుత్వ అధికారులపై ఈవిధమైన అసత్య ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.
ఒక ఉన్నత స్థాయిలో, బాధ్యతాయుత హోదాలో ఉన్న సీనియర్ అధికారిపై ఈ విధమైన ఆరోపణలను చేయడం ఆక్షేపణీయమే కాకుండా ప్రభుత్వంపై అపోహలు కలిగే అవకాశం ఉందన్నారు. ఈ తప్పుడు ఆరోపణలు పోలీస్ శాఖ స్థయిర్యాన్ని దెబ్బతీయడం తోపాటు, రాష్ట్ర ప్రజలకు నష్టం కలిగే ప్రమాదముందన్నారు. బాధ్యతాయుత సీనియర్ అల్ ఇండియా సర్వీసు అధికారులు, ఇతర అధికారులపై ఆరోపణలు చేసేటప్పుడు విచక్షణ, సంయయనం పాటించాలని కోరుతున్నా అంటూ మహేందర్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు.

### కేటీఆర్ పిలుపు మేరకు మహిళా సంబరాలు

వరంగల్,మార్చి3: తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కె.తారక రామారావు పిలుపు మేరకు ఈ నెల 6, 7, 8 తేదీలలో మహిళాబంధు కేసీఆర్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు నిర్వహించాలని, అలాగే, తన పాలకుర్తి నియోజకవర్గంలో కూడా ఈ సంబురాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అరుదైన, అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ పథకాల అమలు నేపథ్యంలో మహిళా దినోత్సవ సంబురాలు ఘనంగా చేపట్టాలని పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులకు మంత్రి తెలిపారు.6వ తేదీన సంబురాల ప్రారంభం సందర్భంగా కేసిఆర్కి రాఖీ కట్టడం, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, డాక్టర్లు, ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లు తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం చేయాలన్నారు. అలాగే, కేసిఆర్ కిట్, షాదీ ముబారక్, థాంక్యూ కేసిఆర్ వంటి ఆకారం వచ్చేలా మానవహారాలు ఏర్పాటు చేయాలన్నారు.7వ తేదీన రాష్ట్రంలో 10 లక్షలకు పైగా మంది పేదింటి బిడ్డల పెండ్లిండ్లు చేసిన కల్యాణలక్ష్మి, 11 లక్షలు దాటిన కెసిఆర్ కిట్ లు వంటి పలు మహిళా సంక్షేమ కార్యక్రమాల లబ్దిదారులను నేరుగా వాళ్ళ ఇంటి వద్దకెళ్లి కలిసి అభినందించి, లబ్దిదారులతో సెల్ఫీలు తీసుకోవాలని చెప్పారు.8వ తేదీన నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశం, సంబురాలు నిర్వహించాలని మంత్రి చెప్పారు.గతంలో లాగే రైతుబంధు వారోత్సవాలు, కేసిఆర్ జన్మదిన వేడుకల మాదిరిగా తాజా కార్యక్రమాలను విజయవంతంగా, ఘనంగా నిర్వహించాలన్నారు. సీఎం కెసిఆర్ గారు 40 ఏండ్ల తన రాజకీయ అనుభవంతో ఘనమైన మహిళా సంక్షేమ మైలురాళ్లను చేరుకున్న నేపథ్యంలో, ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్రంలోని మహిళా సంక్షేమంతో అనుసంధానించి ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. మిషన్ భగీరథ పథకంతోఆడబిడ్డల నీటి కష్టాలను దూరం చేసిన కెసిఆర్, మాతా శిశు సంరక్షణ కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు. మాతా శిశు మరణాలు తగ్గాయి.ప్రభుత్వ దవాఖానాల్లో సురక్షిత ప్రసవాలు పెరిగాయి. ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నది. వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్నది. మహిళా సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా షీటీమ్స్, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. బాలికా, మహిళా విద్య కోసం ప్రత్యేక స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేశారు. పిల్లలకు 70 లక్షల హెల్త్ హై జెనిక్ కిట్లను అందించాము.ఈ పథకాలను కూడా ఈ సందర్భంగా ప్రజలకు వివరించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపనిచ్చారు.



## యజ్ఞ మండపానికి 50 వేల విరాళం

**భీమదేవరపల్లి మార్చ్ 03 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామంలో త్రికుటేశ్వర ఆలయ ప్రాంగణంలో యజ్ఞ మండపం నిర్మించేందుకు గ్రామానికి చెందిన సింగిరెడ్డి సునీత - రాజు వారి తల్లిదండ్రులు పుష్పలీల - రఘుపతి రెడ్డి జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో యజ్ఞ మండపం నిర్మించడానికి ముందుకు వచ్చారు. 50 వేల చెక్కును ఆలయ కోశాధికారి ఏనుగు రాంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ%ఔా%. మొదటి దఫాగా 50 వేలు ఇస్తున్నట్లు, నిర్మాణ పనులు మొదలు కాగానే విడుతల వారిగా అందజేస్తామని తెలిపారు. రాంరెడ్డి మాట్లాడుతూ, యజ్ఞ మండపం నిర్మాణానికి ముందుకు వచ్చిన రాజును పాలకమండలి తరుపున అభినందించారు. దాతల సహకారంతో మహా సరస్వతి ఆలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. శుభాశీస్సులు అందజేసిన సిద్దేశ్వర మహరాజ్, మహా సరస్వతి ఆలయం, త్రికుటేశ్వర ఆలయ ప్రాంగణంలో యజ్ఞ మండపం నిర్మాణానికి ముందుకు వచ్చిన రాజు దంపతులను స్వామి ఆశీర్వదించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### - ఎంపీపీ జజాల భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం మార్చ్ 03 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలము వర్ష కొండ గ్రామం లో వడ్డెర కాలని వెళ్లే రహదారికి, జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు ఆయన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ జాజాల భీమేశ్వరి



భూమి పూజ చేసినారు. ఇట్టి కార్యక్రమములో వైస్ ఎంపీపీ నోముల లక్మరెడ్డి, సర్పంచ్ దొంతుల శ్యామల, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు పొన్న కంటి చిన్న వెంకటి, తిమ్మని రాములు, ఉపసర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న, వార్డు నెంబర్ అశోక్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల శేఖర్, నాయకులు జాజాల జగన్ రావు.కంతం రమేష్, మామిడి సురేష్ రెడ్డి, తుకారాం, నేమురీ సత్యనారాయణ, జెడి సుమన్, కుమ్మరి రాజేందర్, దోస సామిల్, తధితర నాయకులు పాల్గొన్నారు.



కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన వేముల సుదర్శన్‌కు కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్‌లో గుండెకు సంబంధించిన ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.



కొడిమ్యాల మాజీ కేడిసిసి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి సతీమణి గుడి భాగ్య లక్ష్మి(అంగన్వాడి టీచర్) 2 రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.

## గురువుకు మరుపురాని సన్మానం

**కథలాపూర్ మార్చి 03 (ప్రజామంటలు):** జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పేది గురువు. తల్లి, తండ్రి తర్వాత గురువు దైవంతో సమానం అంటారు. అలాంటి దైవ సమానమైన గురువును గుండెల్లో పదకొండు ఏళ్లుగా పదిలంగా పెట్టుకుంది పెగ్గెర్ల గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదకొండు



ఏళ్లుగా చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఆ గురువు వెళ్తుండడంతో పాఠశాల, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా మరుపురాని సన్మానంతో వీడ్కోలు పలికారు. పెగ్గెర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పీచు సుభాష్ రెడ్డి బదిలీపై వట్టిమల్లకు వెళ్తున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం, గ్రామస్థుల ఆధ్వర్యంలో మరుపురాని అపురూప సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జవిడి ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ బాధినేని రమేష్, ఎస్.ఎం.సి చైర్మన్ తేలు భూమయ్య, ఉప సర్పంచ్ బోడ లక్ష్మీ నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మార్గం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లపల్లి అంజయ్య, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ వెంకటేశ్వర బాబు, జలపతి రెడ్డి, బచ్చు కిషన్, బెజగం గంగాధర్, శివ కుమార్, కుంటాల నరేష్, నునుగొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజెఏ బచ్చన్నపేట మండలాధ్యక్షులుగా జంగిలి సాయిబాబా

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యూ జె(ఐ)) అనుబంధ సంస్థ అయిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ బచ్చన్నపేట మండల అధ్యక్షులుగా జంగిలి సాయిబాబా



(అక్షర విజేత దిన పత్రిక)ను నియమించినట్లు జనగామ జిల్లా టీ జె ఏ అధ్యక్షులు నీల నరేశ్ బాబు , జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి సోమశేఖర్ తెలిపారు. అనంతరం నీల నరేశ్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ పోరాడుతుంది అని అన్నారు.

**బచ్చన్నపేట మండల నూతన కమిటీ:** బచ్చన్నపేట మండల నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొండ కర్ణాకర్ (ఎస్సెస్సి ఛానల్), ప్రధాన కార్యదర్శి గా జేరిపోతుల రమేష్ (న్యూస్ ఇండియా పత్రిక), కోశాధికారిగా చింతల రాజు రెడ్డి (అక్షరం పత్రిక), కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్(దిశ దినపత్రిక), నవీన్ (వే2న్యూస్) గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికైనవారు ఈ సందర్భంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ఉపాధ్యక్షులు, జనగామ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మంగ శంకర్, టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కూచన సుప్రీం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోహనకృష్ణ భార్గవకు తెలుగు జాతీయ సదస్సు ఆహ్వానం

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూజీసీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గుంటూరు జిల్లా చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వై.కే.ఆర్ %ఒ% కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలుగు అధ్యయన శాఖలు, ఐక్యూఏసీ, మహిళా సాధికార విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 3, 4 తేదీలలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న తెలుగు సాహిత్యం - మహిళ జాతీయ తెలుగు సదస్సు కి జనగామ జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, కవి ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవకి ఆహ్వానం అందింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ డాక్టర్ హేమచంద్రా రెడ్డి, కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ పోలా భాస్కర్, పలు విశ్వవిద్యాలయాల నుండి ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,



ప్రముఖ సాహితీవేత్తలు, చరిత్ర కారులు, పరిశోధకలు, విశ్లేషకులు పాల్గొనే సభలో ఈ సదస్సులో మోహనకృష్ణ భారతీయ సంస్కృతిలో స్త్రీ అనే అంశంపై పత్ర సమర్పణ చేసి ప్రసంగించనున్నారు. ఈ అంశపై వారు పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఈ పరిశోధన వ్యాసం యూజీసీ కేర్ జర్నల్, భావవీణలో ప్రచు రితం కానున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, వరంగల్ మేయర్ గుండు సుధా రాణి, విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు కోడం కుమారస్వామి, జరసం అధ్యక్ష, కార్యదర్శులు పొట్ట బత్తిని భాస్కర్, అయిలా సోమ నరసింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరా చారి, జీ. వై.గిరి ఫౌండేషన్ జి. కృష్ణ, బుదారపు లావణ్య పలువురు కవులు, రచయితలు మోహనకృష్ణ కు అభినందనలు తెలిపారు.

## నర్సింహా రావు రెండవ వర్ధంతి, విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లుట్ల నర్సింహా రావు రెండవ వర్ధంతి సందర్భంగా కుమారుడు నెల్లుట్ల ప్రీతం జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇవాన్ డగ్లస్ స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ నోట్ బుక్స్ స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.... బిజెపి రాష్ట్ర నాయకులు గౌరవ నెల్లుట్ల నర్సింహారావు సేవలు స్మరించుకున్నారు. ప్రజా సమస్యలపై పార్టీ కోసం నమ్ముకున్న వారి కోసం ప్రేమ పూర్వకంగా పలకరిస్తూ చిన్నా పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి ప్రజా సమస్యలపై పరిష్కరిస్తూ జనగామ జిల్లా హృదయాల్లో కొలువై ఉన్నారని కొనియాడారు. నెల్లుట్ల ప్రీతం తమ తండ్రి జ్ఞాపకార్థం జనగామ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎగ్జామ్ ప్యాడ్స్ నోట్బుక్



స్టేషనరీ ఐటమ్స్ అందించారు. జనగామ జిల్లా ప్రజలను కార్యకర్తలను మర్చిపోకుండా ఫోన్‌లో మాట్లాడుతూ సమయం దొరికినప్పుడల్లా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల కష్టాలు పంచుకుంటున్నారని కొనియాడారు. తండ్రి ఆశయ సాధనలో ముందుకు వెళ్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆంజనేయులు, హరీష్, ప్రభుదేవ్ పాల్గొన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు బొట్ల సాయి, మద్దెల కార్తీక్, భింగి నర్సింహులు, చంద్ పాల్గొన్నారు.

## టీజేయస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యండి

**ఇబ్రహీంపట్నం మార్చి 03 (ప్రజామంటలు):** ఈ నెల 6 వ తేదీన సంగారెడ్డి లో జరగనున్న తెలంగాణ జన సమితి పార్టీ రెండవ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని



కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి కంతి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ రెండవ ప్లీనరీ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆరెస్ పార్టీ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడంతో పాటు, అవినీతిని పెంచి పోసించిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల వరకు రాష్ట్రంలో టీఆరెస్ పార్టీ ఉనికి లేకుండా చేయడానికి జిల్లా ప్రజలు తెలంగాణ జన సమితి కి మద్దతుగా నిలవాలని , సంగారెడ్డి లోని పార్టీ రెండవ ప్లీనరీ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని ఈ సందర్భంగా మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, జిల్లా విద్యార్థి జన సమితి అధ్యక్షుడు జిల్లాపెల్లి దిలీప్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ , ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు కంతి రమేష్, రైతు నాయకుడు ఏశాల గంగారెడ్డి, మాజీ ఎంపిటీసి గూడా రాజారెడ్డి, వార్డు మెంబర్ల ఫోరమ్ అధ్యక్షుడు ఒద్దే సోమేశ్, నాయకులు వన్నెల శశి, మ్యాన సతీష్, దర్శనం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

**తరిగొప్పుల మార్చి 03 (ప్రజామంటలు):** గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మాజీ





రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయి రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సైన్స్ ప్రాధాన్యత పెంచడానికి సైన్స్ పట్ల జిజ్ఞాస కలిగించడానికి సృజనాత్మకంగా వెలికితీసేందుకు గాను, శాస్త్రీయ ఆలోచనలను పరిశీలనాత్మకతను రేకెత్తించేందుకు సైన్స్ అధ్యాయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రీయ దృక్పథనీ మరియు సమస్యలనూ పరిష్కారంచే సంస్కృతిని పెంపొందించేందుకు బావిభారత శాస్త్రవేత్తలు గా ఎదగాలని సదుద్దేశంతో తో విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానం పట్ల ప్రతిభను వెలికితీసేందుకు గాను భారత ప్రభుత్వం రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవాలు 2021 కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు స్థానిక మండల వ్యవసాయ విస్తీర్ణం అధికారులు వెన్నెలప్రశాంత్, ఎర్ర రేష్మలను కలిసి తమ పరిసరాలలోని నీటి లభ్యత ఆధారంగా వాటిని సద్వినియోగం (వ్యవసాయ పంటల కోసం వాడి నీటి తనిఖీ) వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులను కలిసి వారికి కలిగే సమస్యలు తెలుసుకుని సాధనకు సులభతరం చేయుటకు ప్రయత్నించడం కుటుంబ సభ్యుల విద్యుత్తు మరియు వాహనాలకై ఇంధనం వంటగ్యాస్ వినియోగం (కార్బన్ పాదముద్ర) ను విద్యార్థులు వినియోగం వల్ల కలిగే లాభనష్టాలను అంచనా వేసేందుకు వారిని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి వెన్నెల మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణ కై తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కొడిమ్యాల గ్రామానికి చెందిన హరిజనులు ఎవరైనా చనిపోతే ఖననం చేయడానికి సరైన స్థలం (స్మశాన వాటిక) లేదు కావున వారి కోసం అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని స్మశానం వాటిక కోసం కేటాయించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి



కథలపూర్ మండలం జడ్పీటీసీ నాగం భూమయ్య తండ్రి నాగం మల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన రుద్రంగి మండలం జడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, వార్డు సభ్యులు చెప్పాలా గణేష్, తదితరులు

కోరుట్ల పట్టణంలోని న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమరీన్ బేగం అనే మహిళకు చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమవగా రక్తదానం చేసిన కోరుట్ల సేవాదళ్ గౌరవ సభ్యుడు, శ్రీజ ఆన్లైన్ సెంటర్ %ఒ% ఫైనాన్షియల్ సర్వీసెస్ అధినేత బండారి శ్రీనివాస్





జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో వద్లకొండ సుజాత మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పి చైర్ పర్సన్, బీజేపీ నాయకురాలు తుల ఉమ. వెంట బీజేవైయం కథలాపూర్ మండల ఉపాధ్యక్షులు ముష్కరి కిషోర్, మహేశ్ తదితరులున్నారు



కరీంనగర్ పట్టణం శివారు విలీన గ్రామం పద్మానగర్ లోని సమస్యలను స్థానిక కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ప్రజల నుండి తెలుసుకొని స్థానిక మంత్రి కమలాకర్, మేయర్ సునీల్ రావు దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన శ్రీకాంత్



జనగామలో రామిని హరీష్ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిగారి రాజు చే నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు అన్నదానము



నాయీ బ్రాహ్మణ సమాజానికి బేషరతుగా మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని కరీంనగర్ తెలంగాణ చౌక్ చౌరస్తాలో దిష్టి బొమ్మ దహనం



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోకవర్గంలోని ఏపిఎం మరియు విఓఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మెన్, దావ వసంత సురేష్. పాల్గొన్న ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగె సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పీటీసీలు బత్తిని అరుణ, బాధినేని రాజేందర్, సుధరాణి, ఏఎంసి ఛైర్మెన్ రాజేష్, డిఆర్డిఓ వినోద్, మరియు ఏపిఎం లు, విఓఏ లు, ఐకేపీ సిబ్బంది అధికారులు, ప్రజాప్రతినిధులు

## గాంధీలో వరల్డ్ హియరింగ్ డే

### 14 మందికి ఫ్రీగా హియరింగ్ ఏయిడ్స్ అందచేత

**సికింద్రాబాద్ మార్చి 03 (ప్రజామంటలు):** వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా గాంధీ ఆసుపత్రిలో ఈఎన్టీ, హెడ్ అండ్ నెక్ సర్జరీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినికిడి సమస్యలు, చెవుల రక్షణ, శబ్ద కాలుష్యం తదితర అంశాలపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన వినికిడి సమస్యలు కలిగిన 14 మందికి ఉచితంగా హియరింగ్ ఏయిడ్ మెషిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణమోహన్, ఈ ఎన్ టీ హెచ్‌వోడీ డా.శోభన్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నర్సింహారావు నేత, ఆర్ ఎమ్ వో -1 డా. జయకృష్ణ, వైద్యులు డా. రాథోడ్, డా. జార్జ్, డా.రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.




## ఆరెపెల్లిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన

**ధర్మపురి మార్చి 03 (ప్రజామంటలు):** ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్య, మౌలిక వసతులపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా శ్రద్ద వహించాలని మంత్రి పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో కావలసిన ప్రహరీ గోడల నిర్మాణం, నీటి సరఫరా గురించి, పాఠశాలలో ఆటలకు సంబంధించిన పరికరాల గురించి, పాఠశాల గ్రౌండ్స్, వంటి పలు అంశాలపై చర్చించి, పాఠశాలల్లో కావలసిన మౌలిక సదుపాయాలను ప్రాధాన్యత పరంగా కల్పిస్తామని మంత్రి తెలిపారు.




## రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** రైతు సమస్యల పై కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ యాసంగిలో వరి పండించిన రైతులకు కొనుగోలు కేంద్రాలు ఐకేపీ పీఏసీఎస్ సెంటర్ల ముందస్తుగా ఏర్పాటు చేయాలని, ముందస్తు ప్రణాళిక తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి రైతుబంధు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేదంటే రైతులు, కౌలు రైతుల పక్షాన బిజెపి కిసాన్ మోర్చా పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పులిగిల్ల చంద్రయ్య యాదవ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్, జనగామ నియోజకవర్గం ఇన్ చార్జి నవీన్ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో అలరించిన అకాడమిక్ ఫెయిర్

**కరీంనగర్ మార్చి 03 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్, సైన్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ ఎంఈవో మధుసూదనా చారి మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పై జిజ్ఞాస ఉన్నత శిఖరాలను చేరేలా ప్రోత్సహిస్తోందని అన్నారు. నారాయణ విద్యాసంస్థల కరీంనగర్ ఏజిఎం చైతన్య రావు మాట్లాడుతూ నారాయణ సంస్థ నుండి అత్యధిక విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు రాజు, లూసీ, వినోద, జీఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ప్రిన్సిపాల్ ఆయుబ్, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ లేకుండా సమావేశం

### రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి రాజరిక పాలన కొనసాగించడం తగదు

**తరిగొప్పుల మార్చి 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భాజపా నాయకుల తో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతురెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పదవులను అనుభవిస్తూ రాజ్యాంగాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ కు ఆహ్వానం లేకుండా సమావేశాలు నిర్వహించడం కెసిఆర్ నిరంకుశ పాలనకు అద్దం పడుతుంది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజరిక పాలన కొనసాగించడం తగదన్నారు రాష్ట్రంలో భాజాపా ఆదరణ చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుంది అన్నాడు. ఆరు వందల కోట్ల ప్రజా ధనాన్ని వెచ్చించి ప్రశాంత్ కిషోర్ అనే వ్యక్తితో సర్వేలు చేయిస్తున్నాడని, ఎన్ని సర్వేలు చేసిన వచ్చే ఎన్నికల్లో తెరాస ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు. మూడు రోజుల్లో మెడికల్ కాలేజీకి జిఓ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి జీవో లేదని జనగామ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని యాసంగి లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం కేంద్ర నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నాం. దమ్ముంటే భాజపాను నశం చేసి చూడు జనగామ జిల్లాలో కాషాయ జెండా ఎగురవేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివ రాజ్ యాదవ్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు భానోత్ రామ్, రామ్ కోటి యువజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయ బోయిన మైపాల్, అసెంబ్లీ కన్వీనర్ నవీన్, కిసాన్మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ నరసింహ రెడ్డి, పబ్బోజు రామ్ బ్రహ్మచారి, అంజి రెడ్డి, రాజు ప్రతాప్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎడ్ల బండి పోటీ విజేతలకు బహుమతులు

**ధర్మపురి మార్చి 03 (ప్రజామంటలు):** మహాశివరాత్రి ఉత్సవాలో భాగంగా నేరేళ్ళ శ్రీ సాంబశివ దేవస్థానం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసారపు బాలాగౌడ్ కో అప్షన్ సభ్యులు కసారపు రాజగౌడ్, తీగల నరేష్ అధ్యక్షతన ఎడ్ల బండి పోటీలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.



**పోటీలో గెలిచిన విజేతలు:**

తిర్మలాపూర్ గ్రామానికి చెందిన అభ్యర్థి షేక్ బాష్ మియా మొదటి బహుమతిగా పావుతులం బంగారం, రాపల్లె గ్రామానికి చెందిన అభ్యర్థి మాదాసు రాకేష్ రెండోవ బహుమతిగా 15 తులాల వెండి, మంచిర్యాల జిల్లా మల్లెడి గ్రామనికి చెందిన, పత్తిపాక బుచ్చన్న తృతీయ బహుమతిగా 10 తులాల వెండి ని గెలిచిన అభ్యర్థులకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ధర్మపురి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు కుంట సుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ కాశెట్టి మల్లేశం, ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి బాబుకుమార్, గోవిందుపల్లె సర్పంచ్ పురంశెట్టి రాజయ్య, మాజీ ఎంపీటీసీ రాజరపు రాజేశం, న్యాయవాది జాజాల రమేష్, జాజాల రవీందర్, గుంపుల రమేష్, పురంశెట్టి మల్లేశం, తొట్ల రాజన్న, మెరుగు పరుశురాం, జంగిలి మహేష్, గుజ్జెటి రాజేష్, ఆలయకమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేవా నిరతికి ప్రతిరూపం 'అంగన్ వాడీ ఉద్యోగం'

### మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి మార్చి 03 (ప్రజామంటలు):** గ్రామీణ తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణతో పాటు పలు ప్రభుత్వ కార్యక్రమాలలో అంకిత భావంతో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు సేవా నిరతికి ప్రతి రూపాలని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. గురువారం ధర్మపురిలో జిల్లా మహిళ శిశు దివ్యంగులు మరియు వయో వృదుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మరియు ఆయాలకు యూనిఫామ్ చీరెలను పంపిణీ చేశారు. ముందుగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ నరేశ్ శాఖ పరంగా అందించిన సేవలపై పవర్ పాయింట్ ప్రెసెంటషన్ ప్రదర్శించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ.... నూతన రాష్ట్రంలో సీఎం కేసిఆర్, అంగన్ వాడీ టీచర్ల సేవలను గుర్తించి 30 శాతం పీఆర్సీ అమలు చేసి 13,500 వేతనం పెంచి ఉద్యోగానికి గౌరవం చేకూర్చారని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాగోగులను ఆలోచించిన సీఎం కేసిఆర్ మాత్రమే అని నొక్కి చెప్పారు. కేజీ టు పీజీ ఉచిత విద్య కోసం అంగన్ వాడీ టీచర్ల సేవలను వినియోగించుకునేందుకు సీఎం యోచిస్తున్నారన్నారు. వేధింపులు, సాధింపులు, రాజకీయ జోక్యం లేని అంగన్ వాడీ వ్యవస్థ ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నిజానికి టీచర్ల సేవలు కన్న తల్లి ప్రేమను మరిపించేవిగా ఉంటా యని, తల్లి తర్వాత టీచరే తల్లి అన్నారు. వారి సేవలు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు. సీఎం కేసిఆర్ అనుచరునిగా మంత్రి వర్గంలో ఉండడం తన అదృష్టమన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ల సేవలను గుర్తించి గౌరవం దక్కించిన ఘనత కేసిఆర్ కే చెందుతుందని, వారి సేవలు వెల కట్టలేని వని శ్లాఘించారు. ధర్మపురి అంగన్వాడీ టీచర్ రమా దేవి మాట్లాడుతూ ధర్మపురి ప్రాజెక్ట్ ఆఫీస్ కు భవనం కావాలన్నారు. 5 మండలాల అంగన్వాడీ టీచర్ల, ఆయాలకు చేనేత చీరలు పంపిణి చేశారు. ధర్మపురి ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీలు అరుణ రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ రాజేశ్, జిల్లా సంక్షేమ అధికారి నరేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీ నారాయణ, డీ ఆర్ డీ ఓ వినోద్, సిడిపీవోలు సంపద కుమారి, నర్సింగ రాణి, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్లు, ఆయా లు, సఖి, చైల్డ్ లైన్ టీంలు పాల్గొన్నారు.





# మహాప్రభో! మా ఇండ్ల మధ్య సెల్ టవర్ వద్దు..

### జై నగర్ బస్తీ వాసుల ధర్నా

**సికింద్రాబాద్ మార్చి 03 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ జై నగర్ కాలనీలో ఇటీవల నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ బస్తీ వాసులు గురువారం సెల్ టవర్ ఉన్న బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించారు. టవర్ ను వెంటనే తొలగించి, తమ ప్రాణాలను కాపాడాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా స్థానిక బస్తీ నాయకులు కె.దేవేందర్, రాబర్ట్ స్టీవెన్ లు మాట్లాడుతూ....సెల్ టవర్ తో విడుదల అయ్యే రేడియేషన్ వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని, చుట్టు పక్కల రోగులు, వృద్దులు, గర్భిణీలు ఉన్నారని, అన్నారు. టవర్ నిర్మించక ముందే తాము మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, సికింద్రాబాద్ తహసీల్దార్, గాంధీనగర్ పోలీసులకు, జీహెచ్ఎమ్సీ అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ సదరు టెలికాం కంపెనీ వారు తమ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ టవర్ నిర్మించారని వారు వాపోయారు. ఇప్పటికైన వెంటనే సెల్ టవర్ ను తొలగించి, తమను కాపాడాలని వారు కోరారు.



ధర్నా లో బస్తీ అసోసియేషన్ నాయకులు కే. దేవేందర్, రాబర్ట్ స్టీవెన్, మహేశ్, మల్లేశ్, ప్రవీణ్, హరి, స్వరూప, కమలాబాయి, భవ్య, ధరంవీర్, గజేందర్, సాయి, రాజేశ్, నగేశ్, లక్ష్మీ నారాయణ, శోభన్ పద్మావతి, పోచమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్నీ రంగాల్లో భాగస్వామ్యం అవసరం

### ఐసిడిసి సూపవైజర్ కవిత రాణి

**జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** మహిళలకు అన్నీ రంగాల్లో భాగస్వామ్యం కల్పించి ముందుకు తీసుకెళ్లాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జగిత్యాల సూపర్వైజర్ కవిత రాణి అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి అంగన్వాడి కేంద్రంలో లింగ సమానత్వం, మహిళలు, బాలికల హక్కులు, చట్టాల గురించి అవగాహన కార్యక్రమం స్థానిక సర్పంచ్ రత్నమాల శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐసిడిసి సూపర్ వైజర్ కవితారాణి మాట్లాడారు. ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ.... ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం పాటుపడుతూనే, మహిళా, బాలికల గురించి ప్రత్యేకమైన చట్టాలు తీసుకువచ్చాయనీ వివరించారు. మహిళలకు సామా జిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో భాగస్వామ్యం కల్పించడంతో పాటు ప్రాముఖ్యత ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. మహిళలు, బాలికలకు ఏదైనా ఆపద,సమస్యలుంటే టోల్ ఫ్రీ, హెల్ప్ లైన్ నంబర్లున్నాయని వీటిని వినియోగించుకోవాలని కవితరాణి సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శిరీష, పద్మ, భాగ్య, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.







## మానాలలో ఘనంగా బడిపోచమ్మ బోనాల పండుగ

రుద్రంగి మార్చి 03 (ప్రజామంటలు): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఇంటికొక్కరు చొప్పున బోనాలను డప్పు, వాయిద్యాలతో గ్రామ శివారులోని బద్దీపోచమ్మ దేవాలయం వరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని కుల సంఘాల సభ్యులు మేకలు, కోళ్లను బలిచ్చి భక్తిని చాటుకున్నారు. గ్రామస్తులు శాహపంక్తి విందు భోజనాలు చేశారు. సర్పంచ్ అల్లూరి మానస, వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య, విడిసి అధ్యక్షుడు జక్కు జేలంధర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మర్రిపెల్లి చంద్రం గౌడ్, జక్కు మోహన్, అల్లూరి రాజారాం, జక్కు వంశీ, గ్రామస్థులు వివిధ కులా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కోరిన రామరాజుపల్లి గ్రామస్థులు, విద్యార్థులు

### - స్పందించిన మంత్రి ఎర్రబెల్లి

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** అందరికి అన్నగా కష్టసుఖాల్లో అండగా ఉంటూ.. ప్రజా భాందవుడిగా పేరుగాంచి.. నిరంతరం ప్రజల అవసరాలు, అభివృద్దే లక్ష్యంగా కృషి చేసే నాయకుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. బుధవారం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలం రామరాజుపల్లికి వెళ్లారు. తమ గ్రామానికి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, గ్రామస్థులు మంత్రికి విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అక్కడి నుంచే ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం నుంచి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించనున్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ

### పార్టీ సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు భీమా

**ధర్మపురి మార్చి 03 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా ప్రమాదంలో మరణించగా టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఇన్సురెన్స్ చెక్కును మంత్రి కొప్పుల ఈశ్వర్, వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సురెన్స్ చెక్కు కొండత భరోసా అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల భీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెరాస ఒక్కటే అన్నారు.



## టీజేయస్ ప్లీనరీని విజయవంతం చేయండి

### - కంతి మోహన్ రెడ్డి

**కోరుట్ల మార్చి 03 (ప్రజామంటలు):** ఈ నెల 6 వ తేదీన సంగారెడ్డి లో జరగనున్న తెలంగాణ జన సమితి పార్టీ రెండవ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి కంతి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ రెండవ ప్లీనరీ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆరెస్ పార్టీ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడంతో పాటు, అవినీతిని పెంచి పోసించిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల వరకు రాష్ట్రంలో టీఆరెస్ పార్టీ ఉనికి లేకుండా చేయడానికి జిల్లా ప్రజలు తెలంగాణ జన సమితి కి మద్దతుగా నిలవాలని , సంగారెడ్డి లోని పార్టీ రెండవ ప్లీనరీ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని ఈ సందర్భంగా మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, జిల్లా విద్యార్థి జన సమితి అధ్యక్షుడు జిల్లాపెల్లి దిలీప్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ , ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు కంతి రమేష్, రైతు నాయకుడు ఏశాల గంగారెడ్డి, మాజీ ఎంపిటీసి గూడా రాజారెడ్డి, వార్డు మెంబర్ల ఫోరమ్ అధ్యక్షుడు ఒద్దే సోమేశ్, నాయకులు వన్నెల శశి, మ్యాన సతీష్, దర్శనం వినోద్ తదితరులు పాల్గొన్నారు.







## మానేరు రివర్ ఫ్రంట్ టూరిజం పనులపై మంత్రి గంగుల ఉన్నత స్థాయి సమీక్ష

**కరీంనగర్ మార్చి 03 (ప్రజామంటలు):** కరీంనగర్ సిగలో కలికితురాయిలా మారనున్న మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇదే నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయాలన్న పట్టుదలతో మంత్రి గంగుల కమలాకర్ విశేష కృషి చేస్తున్నారు. మొదటి విడతలో టూరిజం శాఖ చేపట్టనున్న పనులకు సంబందించిన తుది కసరత్తును పూర్తి చేసారు. ఈరోజు హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి గంగుల కమలాకర్ టూరిజం శాఖ, కన్సల్టెన్సీ ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. దాదాపు 100 కోట్ల మేర పనులకు సంబందించిన టూరిజం తొలి విడత పనులపై అధికారులు మంత్రికి వివరించారు, లోయర్ ప్రామినాడ్, అప్పర్ ప్రామినాడ్ సుందరీకరణ పనుల్లో బాగంగా ప్రామినాడ్ల గ్రానైట్ పనులు, లైటింగ్, స్ట్రీట్ పర్నిచర్, ప్లాంటేషన్, రెయిలింగ్, వాటర్ స్ట్రీమ్లో చేపట్టబోయే వాటర్ పౌంటేన్లు, లేజర్ షో, బోటింగ్ తదితర పనులకు సంబందించిన వివరాల్ని సమీక్షించారు,ఈ పనులపై సంత్రుప్తి వ్యక్తం చేసిన మంత్రి గంగుల, పనులకు సంబందించి పలు సూచనలు చేసారు. డీపీఆర్ పూర్తయిన పనులకు వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఇదివరకే 308 కోట్ల సివిల్ పనుల కోసం టెండర్ల ప్రక్రియ తుది దశకు చేరుకున్న విషయం విదితమే. అన్ని శాఖల్ని సమన్వయ పరుచుకుంటూ ప్రీ ప్రొడక్షన్ పనుల్ని మంత్రి గంగుల వేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఈడీలు శంకర్ రెడ్డి, శ్రీనివాస్, ఐఎన్ఐ కన్సల్టెన్సీ ప్రతినిధి వంశీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విషరధన్ మహారాజ్ 10,000 పది వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

**చిగురుమామిడి మార్చి 03 (ప్రజామంటలు):** దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో స్వరాజ్య కరపత్రాలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.... 2022, జనవరి 01 నాడు జరగాల్సిన స్వరాజ్య పాదయాత్ర కొవిడ్ నిబంధనల వల్ల వాయిదా పడిన సంగతి



మీకు విదితమే. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యస్థాపనకు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టబోయే 10,000 వేల కిలోమీటర్ల పాదయాత్ర కాన్షిరం జయంతి రోజైన మార్చి 15, 2022 కల్వకుర్తి నుండి స్వరాజ్య పాదయాత్ర ప్రారంభం మొదలవుతుందని తెలిపారు. కర్వకుర్తి నుండి తెలంగాణా రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలు 300 మండలాలు మూడువేల గ్రామాల మీదుగా 500 రోజులు సాగుతూ జూలై 30 2023 న మేడ్చల్ కు చేరుకొని అక్కడ ముగింపు సభతో ముగుస్తుందని తెలిపారు. పాదయాత్ర కు అన్ని వర్గాల ప్రజలు మద్దత్తు ఇవ్వాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరేష్ మహారాజ్, మండల ఉపాధ్యక్షుడు జెల్లెల సురేష్ మహారాజ్, బోట్ల నరేష్ మహారాజ్ మొలుగురి స్వామి మహారాజ్, నితిన్, మహేష్, బేజ్జంకి లక్ష్మన్ మహరాజ్, సాయి ప్రకాష్, నితిన్, వినయ్ మహరాజ్,అభి మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో కరెంట్ సబ్ స్టేషన్ నిర్మించాలి

**కరీంనగర్ రూరల్ మార్చి 03 (ప్రజామంటలు):** కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామం కరెంటు కోతలతో కష్టాలు పడుతూ ఎన్నో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారని గ్రామ ప్రజలు ఈరోజు ఆసిఫ్ నగర్ కరెంట్ ఆఫీస్ లో ఏఈ, ఏడీఈ, ఎస్ఈ లకువినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోదల రంజిత్ మాట్లాడుతూ.... ప్రస్తుతం నాగులమల్యాల గ్రామానికి బద్దిపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అవుతుంది. బద్దిపల్లి సబ్టేషన్ పైన అధిక ఓల్టేజి పడుతున్నందున



నాగుల మల్యాల గ్రామం ప్రజలకు రైతులకు పంట పొలాలకు కరెంట్ కష్టాలు తప్పడం లేదు కావున నాగులమల్యాల గ్రామంలో సబ్టేషన్ నిర్మించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్ గ్రామ సర్పంచ్ ప్రసాద్ ఉప సర్పంచ్ కట్ల సుమలత శ్రీనివాస్, వార్డు సభ్యులు కుంట అంజయ్య, కోల సంపత్ తెరాస నాయకులు బుర్ర రాములు,గోదల రంజిత్ కుమార్, మరియు రైతులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం నడుచుకోవాలి

### టిడిపి నేతలు ధూళిపాళ్ల, ప్రత్తిపాటిల డిమాండ్

**గుంటూరు,మార్చి3:** మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దు పిటీషన్లపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ సీనియర్ నేత ధూళి పాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... సీఆర్డీఏ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని, ఒప్పందం ప్రకారం 6 నెలల్లో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పట్టుదలకు పోకుండా అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ, అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని వివాదాలకు ముఖ్యమంత్రి స్వస్తి పలకాలన్నారు. రాజధాని రైతులపై కక్షపూరిత చర్యలను ఆపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పును తెలుసుకుని నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణాలను పూర్తిచేయాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

అమరావతి విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సీఆర్డీఓ చట్టం ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రైతుల త్యాగాలను గుర్తించి సీఎం జగన్ రెడ్డి మనస్సు మార్చుకోవాలని హితవుపలికారు. మరోసారి మూడు రాజధానులు అనే ప్రస్తావన రాకుండా చేసిన తప్పును సరి దిద్దుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఏకైక రాజధాని అమరావతి గా ప్రకటన చేయాలని పుల్లారావు డిమాండ్ చేశారు.

# మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల మైత్రే బీజేపీ లక్ష్యం

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అయిందని రాజ్యాంగం మార్చే కుట్రలు జరుగుతున్నాయని ప్రజల ప్రాథమిక హక్కులను రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ అవసరాలకోసం మతోన్మాదాన్ని, కార్పొరేట్ సంస్థలకు మైత్రి పెంచి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే బీజేపీ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ హెచ్చరించారు. గురువారం జనగామ పట్టణ కేంద్రంలోని పూసల భవనంలో పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో సిపిఎం బలోపేతానికి కృషి చేస్తూ, దేశ వ్యాప్తంగా ప్రజలు నిత్యావసర సరకుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజాసమస్యలపై ఆందోళన, పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అయిందని రాజ్యాంగం మార్చే కుట్రలు జరుగుతున్నాయని ప్రజల ప్రాథమిక హక్కులను రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతం చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయని అలాగే ప్రయివేటు రంగం ముందుకు వస్తుందని, బీజేపీ దేశభక్తి దేశంలోని సంపద, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మడమేనని విమర్శించారు. దేశంలో హిందూ రాజ్యం పేరుతో లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తూన్నారని తెలిపారు. దేశ విదేశాంగ విధానం అమెరికాకు దాసోహంగా మారిందని విమర్శించారు. దేశంలో ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థను ముందుకు తేవాలని బీజేపీ



చూస్తుందని విమర్శించారు. బీజేపీ విధానాలను ఎండగట్టుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో మార్చి, ఏప్రిల్ నెలలలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాస్ క్యాంపెన్ ఉంట్టుందని ఈ సందర్భంగా వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, రాపర్తి రాజు, గొల్లపల్లి బాపురెడ్డి, రాపర్తి సోమన్న, సిఐటియూ జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, బోడ నరేందర్, ఎం.డి అజారోద్దిన్, బెల్లంకొండ వెంకటేష్, భూక్యా చందునాయక్, చిట్యాల సోమన్న, మునిగేల రమేష్, కోడెపాక యాకయ్య, ఎండి. షబానా, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, ప్రజ్ఞాపురం నర్సింహులు, పట్టణ కమిటీ సభ్యులు, బిట్ల గణేష్, బాల్నే వెంకటమల్లయ్య, పందిళ్ల కల్యాణి, కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తూడి దేవదానం, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ధర్మభిక్షం, దడిగే సందీప్, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు కుర్రే ఉప్పలయ్య, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా సురేష్, రజక సంఘం జిల్లా కన్వినర్ సాంబరాజు దుర్గాప్రసాద్, మోకు భవాని, కొండ వరలక్ష్మి, బూడిది అంజమ్మ, గాడి సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతియే ఏపి రాజధాని

- సిఆర్డిఎ చట్టాన్నిరద్దు చేసే అధికారం లేదు
- అమరావతి రాజధాని నిర్మాణం సాగించాలి
- రాజధాని అసవరాలకే భూముల వినియోగం
- మూడు రాజధానుల చట్టం చేసే అధికారం అసెంబ్లీకి లేదు
- భూములుల ఇచ్చిన వారందరికి మూడు నెల్లలోగా ప్లాట్లు
- అభివృద్ది పనులను ఎప్పటికప్పడు తెలియ చేస్తుండాలి
- సిఆర్డిఎ చట్టంమేరకే ముందుకు నడవాలి
- సంచలన తీర్పు వెలువరించిన ఎపి హైకోర్టు ధర్మాసనం

**అమరావతి,మార్చి3:** రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మించాల్సిం దేనని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గత ప్రభుత్వం చేసిన సిఆర్డిఎ చట్టం ప్రకారం పనిచేయాల్సిందేనని పేర్కొంది. అమరావతి భూములను రాజధానికి తప్ప వేరే అవస రాలకు వినియోగించుకోవద్దని స్పష్టం చేసింది. ఉన్నది ఉన్నట్లుగా మాస్టర్ప్లాన్ అమలు చేయాల్సిందేనని పేర్కొంది. అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు కోర్టుకు తెలియజేయాలని తెలిపింది. రైతులకు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడు నెలల్లోగా అందజేయా లని ఆదేశించింది. ఆరు నెలల్లో ఒప్పందం ప్రకారమే రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయాలని తీర్పునిచ్చింది. అలాగే మూడు రాజధానుల చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారంలేదని కూడా హైకోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. గతంలో



యు.సి.ఆర్.డి.ఏతో అమరావతి రైతుల ఒప్పందాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి నిర్మాణం అవుతూ పూర్తికావాల్సిన భవనముల పనులను పూర్తిచేసి ఉద్యోగులకు, న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులకు అందించాలని పేర్కొంది. రహదారులు, డ్రెయినేజీ, నీటిసరఫరా, మున్నగు పనులను త్వరితగతిన చేపట్టాలని తెలిపింది. రెండు సంవత్సరాలు పైగా ఉద్యమాన్ని ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సజీవంగా నిలబెట్టిన రైతులకు ప్రత్యేకంగా మహిళా సోదరీమణులకు హైకోర్టు అభినందనలు తెలిపింది. మూడు రాజధానులు, సిఆర్డిఎ రద్దు పిటిషన్లపై ఏపీ హైకోర్ట్ కీలక తీర్పు వెల్లడించింది. సీఆర్డీఏ చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్లాలని స్పష్టం చేసింది. రైతులతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని పేర్కొంది. అలాగే అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు కోర్టుకి నివేదిక ఇవ్వాలని సూచించింది. ఒప్పందం ప్రకారం 6 నెలల్లో మాస్టర్ ప్లాన్ను పూర్తిచేయాలని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్ర నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు నివేదికను హైకోర్టు తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాజధాని అవసరాలకు తప్ప ఇతరత్రా వాటికి ఆ భూములను తనఖా పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అమరావతి నుంచి ఏ కార్యాలయాన్నీ తరలించొద్దని స్పష్టం చేసింది.

# హైకోర్టు తీర్పును స్వాగతించిన టిడిపి పోలిట్బ్యూరో

### మూడు రాజధానుల డ్రామా కట్టిపెట్టాలని డిమాండ్

### హైకోర్టు తీర్పు మేరకునడుచుకోవాలన్న యనమల

**అమరావతి,మార్చి3:** రాజధాని అమరావతిపై హైకోర్టు ఇచ్చిన తీర్పును టీడీపీ పోలిట్ బ్యూరో స్వాగతించింది. గురువారం టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన పోలిట్ బ్యూరో సమావేశం÷-లో తీర్పుపై చర్చించారు. హైకోర్టు తీర్పుపై పార్టీ పొలిట్బ్యూరో చర్చించింది. జగన్ ఇప్పటికైనా మూడు రాజధానులు అనే మోసాన్ని కట్టిపెట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని ప్రకటించి వెంటనే అమరావతి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసింది. మూడు రాజధానుల పేరుతో ఇతర ప్రాంతాలను సీఎం మోసం చేశారని నేతలు చెబుతున్నారు. కోర్టు తీర్పును స్వాగతిస్తూ... రాజధాని నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పోలిట్ బ్యూరో తీర్మానం చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఇన్స్యూరెన్స్ ద్వారా రూ.100 కోట్ల సాయం అందించినట్లు లోకేష్ వివరించారు. రాజధాని అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ముందు నుంచి టీడీపీ మూడు రాజధానులు బిల్లు చెల్లదని చెబుతూనే ఉందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయం తీసుకొని, మూడు రాజధానులపై ముందుకు వెళ్ళిందని మండిపడ్డారు. హైకోర్టు తీర్పుతో నైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన హితవుపలికారు. హైకోర్టు తీర్పును గౌరవించి ప్రభుత్వం ముందుకు వెళ్లాలని... మరో అప్పీల్కు వెళ్ళకూడదన్నారు. హైకోర్టు చెప్పిన విధంగా రాజధాని భూములు అభివృద్ధి చేసి ప్రభుత్వం రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానుల ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల ఇప్పటికే రాష్ట్ర అభివృద్ధి నాశనమైందని యనమల రామకృష్ణుడు అన్నారు. మూడు రాజధానులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ...ఈ ప్రభుత్వం మూడు రాజధానుల విషయంలో ఇంత భంగపాటుకు గురైన తర్వాత బిల్లు పెట్టే సాహసం చేస్తుందని అనుకోవడం లేదన్నారు. ఇది అమరావతి రైతుల నైతిక విజయమని తెలిపారు. ఆనాడు శాసనమండలిలో నిబంధనల ప్రకారం బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపామని చెప్పారు. అయితే తన నిర్ణయాన్ని ప్రభుత్వం తప్పు పట్టిందన్నారు. ఈ తీర్పుతో మొదటి నుంచి టీడీపీ వాదన కరెక్ట్ అని తేలిందని షరీఫ్ పేర్కొన్నారు.

# హైకోర్టు తీర్పుపై రైతుల సంబరాలు

### దీక్షాశిబిరం వద్ద బాణా సంచాకాల్చి ఆనందం

### ఈ తీర్పుతో జగన్ కళ్లు తెరవాలని వినతి

**అమరావతి,మార్చి3:** ప్రభుత్వం మూడు రాజధానులు, సీఆర్డీఏ చట్టాల రద్దుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల అమరావతి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తీర్పు వెలువడిన వెంటనే అమరావతి రాజధాని పరిరక్షణ సమితి నాయకులు గత 807 రోజులుగా వెలగపూడిలో చేస్తున్న దీక్షా శిబిరం వద్ద సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంచిపెట్టారు. హైకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతూ హైకోర్టు వద్ద సాష్టాంగ నమస్కారం చేశారు. న్యాయం, ధర్మం గెలిచిందని నినాదాలు చేశారు. న్యాయం బ్రతికే ఉందని కోర్టు మరోసారి నిరూపించిందని నాయకులు పేర్కొన్నారు. ఏపీ సీఎం జగన్ అమరావతి రైతులపై త్రాచుపాములా పగబట్టారని ఇప్పటికైని పంతాలకు పోయి రాష్ట్రాన్ని నాశనం చేయొద్దని న్నారు. కామధేనువు లాంటి అమరావతిని అభివృద్ధి చేయాలని సూచించారు. హైకోర్టు తీర్పు ప్రకారం ఆరు నెలల వరకు ప్రభుత్వం తమ ప్లాట్లను అభివృద్ధి చేసేంతవరకు తమ ఆందోళనను కొనసాగిస్తుందని వెల్లడించారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేమని, ప్రభుత్వం ఇంకా పైకోర్టుకు వెళితే తాము కూడా వెళ్తామని, అంతిమంగా ఏపీకి రాజధాని అమరావతే అయ్యేంతరకు తమ ఆందోళన కొనసాగుతుందని పేర్కొన్నారు. 2019 డిసెంబర్ 17న ఏపీ అసెంబ్లీలో మూడు రాజధానుల బిల్లును ప్రకటిస్తు నిర్ణయం తీసుకోవడంతో అప్పటి నుంచి 807 రోజులుగా వెలగపూడి గ్రామంలో రైతులు దీక్షను నిర్వహిస్తున్నారు. రైతు గెలిచాడు.. అమరావతి నిలిచిందని అన్నారు. 807 రోజులుగా ఏపీ రాజధాని అమరావతి కోసం రైతులు చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించిందన్నారు. అమరావతిపై గురువారం హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వెలగపూడి గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ తమ ఉద్యమానికి మద్దుతుగా నిలిచిన వివిధ పార్టీల నేతలు, మీడియాకు పాదాభివందనాలు తెలిపారు. హైకోర్టు తీర్పుతోనైనా జగన్ ప్రభుత్వం మారాలని, సీఆర్డీయే చట్టం ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని జగన్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతవరకు తాము పండుగలు చేసుకోలేదని, ఈ రోజే తమకు పండగ రోజని రైతులు పేర్కొన్నారు. ఈ విజయం రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలదని అన్నారు.



**అమరావతి రైతులను ముంచిన బాబు**

అమరావతి రైతులను చంద్రబాబు నాయుడే నట్టేట ముంచారని దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. అమరావతిని భ్రమరావతిని చేసింది చంద్రబాబేనని మండిపడ్డారు. అమరావతిలో నాలుగు బిల్డింగ్లు కట్టి, రాజధానిగా చంద్రబాబు ప్రచారం చేశారని, గత టీడీపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కై దోచుకుందన్నారు. మీడియాతో మాట్లాడిన వెల్లంపల్లి.. 'రియల్ ఎస్టేట్ మాఫియాకి సహకరించేలా గత ప్రభుత్వం సీఆర్డీఏ చట్టాన్ని రూపొందించింది. సీఆర్డీఏ చట్టానికి కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ లో మళ్లీ సమస్యలు రాకుండా అన్ని ప్రాంతాలని సమానంగా అభివృద్ధి చేయాలని సీఎం వైఎస్ జగన్ భావిస్తున్నారు. గతంలో అభివృద్ధి ఒక్క హైదరాబాద్కే పరిమితమైంది.అన్ని జిల్లాలు.. అన్నిప్రాంతాలని అభివృద్ధి చేయాలనేది సీఎం వైఎస్ జగన్ ఆలోచన. రైతులకి అన్యాయం జరగనివ్వమని మొదట నుంచి మా ప్రభుత్వం చెబుతోంది. రాజధాని విషయంలో చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. అమరావతిని అభివృద్ధి చేయకుండా చంద్రబాబు కాలయాపన చేశారని పేర్కొన్నారు.

**హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం కళ్లు తెరవాలి: నారాయణ**

ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏపీ సీఎం జగన్ శిరసావహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సూచించారు. ప్రభుత్వం ఇకనైనా వితండవాదంతో ముందుకుపోకుండా హైకోర్టు తీర్పును స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇంకా కాలయాపన చేయకుండా అమరావతిని అభివృద్ధి చేయాలని అన్నారు. అమరావతి రాజధాని రైతులతో చేసుకున్న అగ్రిమెంట్ను తూచ తప్పకుండా అమలు చేయాలని సూచించిన మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నేత మధు మాట్లాడుతూ ఇకనైనా హైకోర్టు తీర్పుతో ఏపీ ప్రభుత్వం మూడు రాజధానుల అంశానికి ముగింపు పలికి అమరావతి రాజధానిపై దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. ఏకైక రాజధాని అమరావతి ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com